వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సీమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మీడియు ఎలక్ట్రానిక్ మీడియాలో
రిపోర్టింగ్- డీటీపీ- ప్రింటింగ్- వీడియో
ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్-
అడ్వర్టైజింగ్‌లలో ఉచిత
శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 126 విశాఖపట్నం, 25 ఫిబ్రవరి 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## జి-20 సదస్సుపై ప్రధాని ఉన్నత స్థాయి సమీక్ష

**విజయవాడ, (పీఐబీ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం జి-20 భారత అధ్యక్షతలో భాగంగా ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకు గవర్నర్ల తొలి సమావేశంలో వీడియో సందేశం మాధ్యమం ద్వారా ప్రసంగించారు. భారత జి-20 అధ్యక్షత కింద ఇది మొట్టమొదటి మంత్రుల స్థాయి చర్చల కార్యక్రమమని ఆయనన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశం నిర్మాణాత్మకంగా సాగుతుందన్న ఆశాభావం వెలిబుచ్చుతూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచం నేడు అనేక సవాళ్ల మధ్య తీవ్ర ఆర్థిక కష్టనష్టాలను చవిచూస్తున్న వేళ ఏర్పాటైన ఈ సమావేశంలో వివిధ ప్రపంచ ద్రవ్య, ఆర్థిక వ్యవస్థల నేతృత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు పాల్గొంటున్నారని ప్రధానమంత్రి అన్నారు.

కోవిడ్ మహమ్మారి విజృంభణ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాలను ప్రధానమంత్రి ఏకరువు పెట్టారు. ఈ మేరకు పెచ్చుమీరుతున్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ సరఫరా శ్రేణిలో అంతరాయాలు, ధరల పెరుగుదల, ఆహార-ఇంధన భద్రత, అనేక దేశాల సహనశీలతను ప్రభావితం చేసే రుణభారం స్థాయి, సత్వర సంస్కరణలు లేక అంతర్జాతీయ ఆర్థిక సంస్థలపై నమ్మకం సన్నగిల్లడం వంటి అనేక అంశాలను ఆయన ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం, విశ్వాసం, వృద్ధిని తిరిగి పురిగొల్పే బాధ్యత ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక-ద్రవ్య వ్యవస్థల సంరక్షకులపైనే ఉన్నదని ప్ర మోదీ స్పష్టం చేశారు.

భారత ఆర్థిక వ్యవస్థ చైతన్యం గురించి ప్రముఖంగా ప్రస్తావిస్తూ- భారత ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తుపై దేశంలోని వినియోగదారులు-ఉత్పత్తిదారులలోగల ఆశావాదాన్ని ఎత్తిచూపారు. సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులు ఈ సానుకూల భావన స్ఫూర్తితో దీన్ని ప్రపంచ వ్యాప్తం చేయగలరని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలో అత్యంత దుర్బలులైన పౌరులపై చర్చలను కేంద్రీకరించాలని ప్రధానమంత్రి వారిని కోరారు. ప్రపంచ ఆర్థిక నాయకత్వం ప్రపంచ విశ్వాసాన్ని తిరిగి చూరగొనాలంటే సార్వజనీన కార్యక్రమ రూపకల్పనతోనే సాధ్యమని ఆయన నొక్కి చెప్పారు. ఈ దిశగా "మా జి-20 అధ్యక్షత ఇతివృత్తం 'ఒకే భూమి-ఒకే కుటుంబం-ఒకే భవిష్యత్తు' అన్నది సార్వజనీన దృక్పథాన్ని ప్రోత్సహిస్తుంది" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ప్రపంచ జనాభా 800 కోట్ల స్థాయిని దాటినప్పటికీ సుస్థిర ప్రగతి లక్ష్యాల పురోగమనం మందగిస్తున్నట్లు కనిపిస్తోందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. వాతావరణ మార్పు, అధిక రుణభారం వంటి ప్రపంచ సవాళ్ల పరిష్కారానికి బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకులను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఆర్థిక ప్రపంచంలో సాంకేతిక ఆధిపత్యం పెరుగుతుండటాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ- మహమ్మారి సమయంలో డిజిటల్ చెల్లింపు ఆధారిత పరోక్ష-నిరంతర లావాదేవీలను భారత్ ప్రారంభించిందని ప్రధాని గుర్తు చేసుకున్నారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత్వం, దుర్వినియోగ ముప్పుల నియంత్రణ దిశగా ప్రమాణాలను ఉన్నతీకరిస్తూ సాంకేతిక శక్తిని అన్వేషించాలని, సదస్సినియోగం చేసుకోవాలని సమావేశంలో పాల్గొంటున్న సభ్యదేశాల ప్రతినిధులను కోరారు.

భారతదేశం తన డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థలో కొన్నేళ్ల వ్యవధిలోనే అత్యంత సురక్షిత, అత్యంత విశ్వసనీయ, అత్యంత సమర్థ ప్రభుత్వ డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అలాగే "మా డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థ ఉచిత ప్రజా ప్రయోజనంగా రూపొందించబడింది" అని నగర్వంగా చాటారు. దేశంలో పాలన, ఆర్థిక సార్వజనీనత, జీవన సౌలభ్యాలను ఇది నమూలంగా మార్చిందని కూడా ప్రధాని నొక్కిచెప్పారు. భారత సాంకేతిక రాజధాని అయిన బెంగళూరులో ఈ సమావేశం నిర్వహిస్తుండటాన్ని ప్రస్తావిస్తూ- భారత వినియోగదారుల డిజిటల్ చెల్లింపులను ఎలా అనుసరించారో ఇందులో పాల్గొంటున్నవారు ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చునని ప్రధాని సూచించారు. భారత జి-20 అధ్యక్షత సమయంలో అతిథులుగా వచ్చే ఇతర దేశాల ప్రతినిధులు వినూత్న యూపీఐ వేదికను వినియోగించుకునేలా సృష్టించిన వ్యవస్థ గురించి కూడా ఆయన వెల్లడించారు. "యూపీఐ వంటి ఉదాహరణలు అనేక దేశాలకు నమూనాలు కాగలవు. ఈ మేరకు మా అనుభవాన్ని ప్రపంచంతో పంచుకోవడం మాకెంతో సంతోషం కలిగిస్తుంది. ఇందుకు జి-20 ఒక వాహకం అవుతుంది" అని వివరిస్తూ ప్రధానమంత్రి తన ప్రసంగం ముగించారు.

## ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ రాజభవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా.. జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో ప్రమాణం చేయించారు. గవర్నర్ ప్రమాణస్వీకారోత్సవానికి ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం..ముఖ్యమంత్రి జగన్, చీఫ్ జస్టిస్ మిశ్రా.. గవర్నర్ నజీర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వస్థలం కర్ణాటకలోని మూడబిదరి తాలూకా బెలువాయి గ్రామం. 1958 జనవరి 5న ఆయన జన్మించారు. బాల్యం అంతా మూడబిదరిలోనే గడిచింది. స్థానిక మహావీర్ కళాశాలలో బీకాం చదివిన ఆయన ఆ తరువాత మంగళూరు కొడియల్ బెయిల్ ఎస్‌డీఎం లా కాలేజీలో న్యాయ శాస్త్రంలో డిగ్రీ పూర్తిచేశారు. 1983లో న్యాయ వాద వృత్తిలోకి ప్రవేశించారు. 2003లో తొలిసారిగా కర్ణాటక హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ మరుసటి ఏడాది హైకోర్టు శాశ్వత న్యాయ మూర్తిగా పదోన్నతి పొందారు. 2017లో సుప్రీం కోర్టు జడ్జిగా నియమితులైన ఆయన ఈ ఏడాది జనవరి 4 వరకూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కొనసాగారు. సుప్రీం జడ్జిగా పలు కీలక కేసులూ తీర్పులు వెలువరించారు.

## ఏపీలో విద్యుత్‌కు భారీ డిమాండ్

**అమరావతి:** ఏపీలో వేసవి సమీపిస్తున్న కొద్దీ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. దీంతో పాటే ప్రభుత్వంపై ఒత్తిడి కూడా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇవాళ విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఫిబ్రవరి 22 వారం నుంచే రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని అధికారులు సీఎం జగన్ కు తెలిపారు. మార్చి, ఏప్రిల్ నెలలో సగటున రోజుకు 240 మిలియన్ యూనిట్లు, ఏప్రిల్‌లో 250 మిలియన్ యూనిట్లు ఉంటుందని అంచనా వేశామన్నారు. ఇప్పటికే పవర్ ఎక్స్‌ఛేంజ్‌లో ముందస్తుగా విద్యుత్‌ను బుక్ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

వేసవిలో విద్యుత్

(మిగతా 2లో)

## నాణ్యతా వ్యవస్థలను నిరంతరం మెరుగుపరచుకోవాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతీయ ఔషధ ఉత్పత్తి పరిశ్రమలు తమ నాణ్యతా వ్యవస్థలను నిరంతరం మెరుగుపరచుకోవాలని అమెరికాలోని ఎఫ్‌డిఏ డ్రగ్ క్వాలిటీ డివిజన్ డైరెక్టర్ డాక్టర్ కార్మిలో రోసా అన్నారు. శుక్రవారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ-యుఎస్ ఎఫ్‌డిఏ సంయుక్తంగా నిర్వహించిన 'కౌంట్ గుడ్ మానుఫాక్చరింగ్ ప్రాక్టీసెస్' రెండు రోజుల వర్కుషాప్‌లో రెండవ రోజు ఆయన 'బలమైన నాణ్యత వ్యవస్థను నిర్మించడం' అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన ఔషధాల తయారీకి నిరంతరం కృషి జరగాలన్నారు.ఫార్మ పరిశ్రమలు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ఎఫ్‌డిఏ వద్ద విస్తృతమైన సమాచారం ఉంటుందనే వాస్తవాన్ని పరిశ్రమలు విస్మరించరాదన్నారు. కొన్ని సందర్భాలలో ఫోటోలతో కూడిన వివరాలు సైతం తమ వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. అవసరమైన సందర్భాలలో తనిఖీలు చేసి పరీక్షించడం నాణ్యతా ప్రమాణాలు అనుసరించడంలో విఫలమైన వాటిని గుర్తించడం జరుగుతుందన్నారు.

నాణ్యత పరీక్షలో విఫలమైన ఔషధాలు రోగిపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయి అనే విషయాన్ని ఆలోచించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల పరీక్షలో విఫలం కావడానికి మూల కారణాలు, రిస్క్ అసెస్‌మెంట్ తదితర అంశాలను వివరించారు. నమూనాల సేకరణ విధానాలు, రీవ్యూ చేసుకునే విధానం, నాణ్యత ప్రమాణాల వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించడం తదితర అంశాలలో అనుసరించాల్సిన విధానాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. సర్వసాధారణంగా పరిశ్రమల్లో జరిగే లోపాలు వాటిని గుర్తించే విధానాలను వివరించారు.

యుఎస్ కంజ్యూమర్ సేఫ్టీ ఆఫీసర్ సలీమ్ అక్బర్ రికార్డులను రూపొందించడం, బ్రహ్మరహస్యం, హౌటు ఎన్‌మ్యూర్ డాక్యుమెంటేషన్ కంట్రోల్స్ అంశంపై ప్రసంగించారు.

(మిగతా 2లో)

## టింపనీలో హాల్ టిక్కెట్లపై ఆందోళన

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక ఓ ప్రైవేటు స్కూల్ నిర్వాకం విశాఖ ఇద్దరు విద్యార్థుల పట్ల శాపంగా మారింది. లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి ఇద్దరు విద్యార్థులు తీవ్ర అవేదనకు గురయ్యారు..ఈ ఘటన గాజువాక ఉడాకాలనీ టెంపని స్కూల్ పరీక్ష కేంద్రం వద్ద చోటుచేసుకుంది.విశాఖ భీమిలి క్రాస్ రోడ్డులో ఉన్న "ది హార్బర్ ఇంటర్నేషనల్ స్కూల్"కు చెందిన 43 మంది విద్యార్థులు సీబీఎస్ఇ పరీక్ష రాయటం కోసం టి%శ్%పని స్కూల్ కు వచ్చారు.అందులో బొబ్బిలికి చెందిన బి సాయి దుర్గ హర్షవర్ధన్, నర్సీపట్నంకి చెందిన ఎస్ తరుణ్ లకు హాల్ టికెట్లు ఇవ్వకపోవడంతో నిరుత్సాహంతో బయటకు వచ్చేసారు.పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదిస్తే ఆఖరి క్షణంలో వస్తాయి అని చెప్పడంతో వేచి ఉన్నా ప్రయోజనం కనిపించలేదు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మిగిలిన విద్యార్థుల సేరెంట్స్ కూడా హార్బర్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు.తమ పిల్లల భవిష్యత్తుని దెబ్బతీసారంటూ ఆవేదన వ్యక్తంచేశారు.అక్కడికి వచ్చిన పాఠశాల కరస్పాండెంట్ వైస్ నాయుడు స్పష్టమైన సమాధానం చెప్పలేక సాంకేతిక లోపం అంటూ దాటవేశారు. తల్లిదండ్రులు కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు.

## వైసీపీ కార్యాలయంలో బీసీ డైరెక్టర్ల సమావేశం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం, మద్దిలపాలెం, కృష్ణ కాలేజ్, పార్టీ కార్యాలయంలో జిల్లా నూతన అనుబంధ విభాగ అధ్యక్షులు, పున నియమకం అయిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ వైస్ల్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లతో సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మంచి నాయకులను అందించారు, రాబోయే 2024 ఎన్నికల్లో పార్టీని విజయవంతం దిశగా తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మరియు అంకితభావంతో పరిచేయాలని కోరారు. ఉత్తరాంధ్ర పట్టుబద్దుల శాసనమండలి ఎన్నికలు పోటీ చేస్తున్న సీతారామరాజు సుధాకర్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని చెప్పారు. అనంతరం నూతనంగా నియమించబడ్డ అనుబంధ విభాగాల అధ్యక్షులకు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ లకు డైరెక్టర్ లకు అభినందన సన్మానం జరిగింది.

రాష్ట్ర కార్పొరేషన్ వైస్ల్మన్లు కోలా గురువులు, పిల్లా సుజాత, పిల్లి సుజాత, బొడ్డు అప్పలకొండమ్మ, కాంతిమహంతి అనూషా పట్నాయక్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు అల్లా శివగణేష్, అదాల కృపా జ్యోతి, మోకర అప్పల నాయుడు ఏ అన్నమయ్య, బోని శివ రామ కృష్ణ, పెంద్ర అప్పన్న, నమ్మి లక్ష్మణ్ రావు,కలిదండి బద్రినాద్ ,వానపల్లి ఈశ్వర్ రావు, బయవరపు రాధ, వంకాయల మారుతి ప్రసాద్, ఎజ్జల ప్రేమ బాబు, కోరాడ అప్పల స్వామి నాయుడు, చిక్కా సత్యనారాయణ, బొండా ఉమామహేశ్వరరావు, లెంక రాంబాబు, అబిదేపల్లి రవిబాబు, దొడ్డి రామనాధ, కార్పొరేషన్ డైరెక్టర్లు కాంతిమహంతి చంద్రమౌళి, కళ్ల గౌరి, బడితతోయిన రాములపాడు, పందిరి నారాయణ మ్మ, బాలిదే. పద్మావతి, పెద్ద విజయ్ చందర్, డాక్టర్ బాలగాని భరత లక్ష్మి, పీలా జోషీలా, బయానా మీనాక్షి, బోరా సుభామణి, మద్దుల ధాయ దేవి, పొతుమహంతి. నాగమణి, కాంట్రెక్టి రమణ పాత్రుడు, బుగత లికిత, రొట్టా మోహన్ బాబు, బత్తిన పుష్పలత, కనకల ఈశ్వరరావు, వెంపటాపు నూకరాజు, పైడి శ్రీనివాసరావు, పొట్నూరు మాధవి, నిడుమొళి రవి కుమార్, దాడి త్రివేణి, హరి అనురాధ, కొణతాల వెంకట నరసింహారావు, షేక్ నాగు నిషా బేగం (ముస్లిం), గుర్రం రాజేష్ కుమార్, చిత్రాడ కనక సూర్య పద్మావతి, గుజ్జరి లలిత, శ్రీమతి పరాంకుసం ప్రమీల, అందిటోయిన లక్ష్మి,

(మిగతా 2లో)

## అదానీకి సుప్రీంకోర్టు మరో షాక్

### మీడియా వార్తల్ని అడ్డుకోలేం..!

అదానీ గ్రూప్ అక్రమాలను హిండెన్ బర్గ్ నివేదిక బయటపెట్టిన నేపథ్యంలో దీనిపై దేశవ్యాప్తంగా మీడియాలో వేల సంఖ్యలో కథనాలు వస్తున్నాయి. వీటిలో చాలా వరకూ పరిశోధనాత్మక కథనాలు కాగా.. మరికొన్ని రోజువారీ అప్ డేట్స్ తో సాధారణ వార్తలు కూడా ఉంటున్నాయి. అయితే ఈ సమస్యపై కోర్టు తీర్పు ఇచ్చే వరకు మీడియాను రిపోర్టింగ్ చేయకుండా అడ్డుకోవాలని కోరుతూ అదానీ గ్రూప్ తరపున దాఖలైన పిల్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

ఈ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. మీడియాను అడ్డుకునేలా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వబోమని తేల్చిచెప్పింది. హిండెన్‌బర్గ్ అధ్యయనంపై దర్యాప్తు కోరుతూ సీనియర్ న్యాయవాది ఎల్ శర్మ పిల్ దాఖలు చేశారు. మీడియా సంచలనాల కోసం ప్రయత్నిస్తోందని, కాబట్టి ఈ కథనాలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అయితే దీన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది.

అలాగే త్వరలో సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యవహారంపై తీర్పు ఇవ్వబోతోందని సీజేఐ చంద్రచూడ్ తెలిపారు. కాబట్టి ఈ తరుణంలో మీడియా వార్తలపై నిషేధం విధించలేమన్నారు. ఇప్పటికే అదానీ గ్రూప్ అక్రమాలపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు తీర్పును రిజర్వు చేసింది. హిండెన్ బర్గ్ నివేదికపై దర్యాప్తు చేసేందుకు కేంద్రం నియమించిన కమిటీపై అభ్యంతరాలు వ్యక్తంచేసిన సుప్రీంకోర్టు.. తామే సభ్యుల్ని నియమిస్తామని కూడా హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తీర్పు కీలకంగా మారింది.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఏపీలో విద్యుత్‌కు భారీ డిమాండ్

కొరత ఉండకూడదని అధికారులకు సీఎం జగన్ స్పష్టంచేశారు. విద్యుత్ కొరత కారణంగా కరెంటు కోతలనే సమస్య ఉత్పన్నం కాకూడదన్నారు. ఆ మేరకు అధికారులు అన్నిరకాలుగా సిద్ధం కావాలన్నారు. బొగ్గు నిల్వల విషయంలో కూడా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. థర్మల్ కేంద్రాలకు బొగ్గు కొరతరాకుండా అన్నిరకాలుగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులు పెట్టుకునే వ్యవసాయ కనెక్షన్లపై కీలక నిర్ణయం తీసుకున్నారు.

రైతులు ఏ నెలలో దరఖాస్తు చేసుకుంటే అదే నెలలో విద్యుత్ కనెక్షన్ మంజూరుచేయాలన్న సీఎం ఆదేశాలను అమలు చేస్తామని అధికారులు తెలిపారు. రైతులకు కనెక్షన్ల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకూడదని సీఎం జగన్ వారికి స్పష్టంచేశారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారికి 1.06లక్షల కనెక్షన్లు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే మంజూరు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మార్చి నాటికి మరో 20వేల కనెక్షన్లుపైగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరా నాణ్యతను పెంచాలన్న సీఎం ఆదేశాల మేరకు ఇప్పటికే రాష్ట్రంలో 100 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి వీటిని పూర్తిచేస్తున్నామన్నారు. అలాగే పేదలందరికీ ఇళ్ల పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న వారికి వెంటనే కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 2.18లక్షలకుపైగా ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఇళ్ల పూర్తవుతున్నకొద్దీ వాటికి కనెక్షన్లు శరవేగంగా ఇస్తున్నామని వెల్లడించారు.

### నాణ్యతా వ్యవస్థలను నిరంతరం మెరుగుపరచుకోవాలి

సీనియర్ పాలసీ అడ్వైజర్ బ్రూక్ హెగ్డిన్స్ ప్రాసెస్ ధృవీకరణ అసెస్మెంట్ కార్యకలాపాలు అంశంపైన ప్రసంగించారు. ఓఆర్ఎ నేషనల్ ఎక్స్‌పర్ట్ జోన్ మెలెంజ్ ,అమెరికాకు చెందిన వయాట్రిస్ గ్లోబల్ క్వాలిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేవ పురాణం, ఏయూ పార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, అంతర్జాతీయవ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ కార్యాలయంలో బీసీ డైరెక్టర్ల సమావేశం

నందిగం సురేష్ పిలిచి నన్నూరు చెనిరి , ఈ కార్యక్రమం లో రాష్ట్ర బి.సి కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ , పార్టీ ముఖ్య నాయకులు రవి రెడ్డి, అల్లంపల్లి రాజు బాబు తదితర పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పోటీ పరీక్షల నిర్వహణపై డీఆర్వో సమీక్ష

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న పలు పోటీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు కేంద్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సంబంధించి నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 25, 26 తేదీలలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ SWAYAM జులై -2022 సెమిస్టరు పరీక్షలు, తేది . 26.02.2023 న స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించు జూనియర్ ఇంజనీర్ , తేది. 02.03.2023 నుండి 07.03.2023 వరకు కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. అభ్యర్థులు, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు గైడ్ లైన్స్ తు.చా తప్పకుండా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ప్రశ్నపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్ ను చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలు తీసుకురాకూడదని ఆయన చెప్పారు. విద్యార్థులు వారి పరీక్ష సమయం కంటే అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.పరీక్ష నిర్వహించబడు రోజున విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని , త్రాగు నీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు . ఈ పరీక్షకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఎస్ ఎస్ సి అధికారులు, జివిఎంసి, పోలీస్, మెడికల్, ఈపిడిసిఎల్ వివిధ కాలేజ్ ల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు దాడులు పలువురు నేరస్థుల అరెస్ట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పి.ఎస్., వారి ఆదేశాంతో పోలీసు అధికారులు, సిబ్బంది ఫిబ్రవరి 23న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

భీమునిపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ నందు ఒక కేసు నమోదు చేసి, 14మందిని అరెస్టు చేసి 61,170/- రూపాయల నగదును సీజ్ చేయడం జరిగినది.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరియు క్రైమ్ టీమ్స్ మరియు మొబైల్స్ తో గస్తి నిర్వహించి 326 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 51 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల గురించి అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలు మరియు షాపులను తనిఖీ చేశారు. పోలీసులు,సెబ్ అధికారులు దాడులు నిర్వహించి ముడు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసి 3.78 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 104 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 36 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 929 కేసులు నమోదు చేశారు.

ఆటో ట్రైలేషన్ కేసులు 51 నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా ?? యాప్ పట్ల అవగాహన కల్పిస్తు 226 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసుల వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బండో బస్తు నిర్వహిస్తూ టూరిస్ట్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

### మతిస్థిమితం లేని వ్యక్తిని కాపాడిన పోలీసులు

తేదీ 20-02-2023 రాత్రి సుమారు 01:00కు వేదాంత కంపెనీలో సిసిఆర్ యార్డ్ దగ్గర ఒక ట్రైన్ వేగన్ లోడింగ్ నిమిత్తం వచ్చినది. ఆ వేగన్ క్లీన్ చేస్తుండగా ఒక వేగన్ లో ఒక వ్యక్తి పడుకుని ఉన్నట్లు అక్కడ ఉన్న సెక్యూరిటీ సూపర్వైజర్ M.S. నాయుడు గమనించి సదరు విషయం వేదాంత కంపెనీ మేనేజ్మెంట్ కు తెలియచరచగా వారు CISF సిబ్బందికి సమాచారం అందజేశారు. వేదాంత సెక్యూరిటీ, CISF వారు పైన తెలిపిన వ్యక్తిని హర్బుర పోలీస్ స్టేషన్ వారికి ఉదయం 08:00 గంటలకు అప్పగించినారు. హర్బుర పోలీస్ స్టేషన్ సిబ్బంది అయిన P. సాధన్ బాబు ఆ వ్యక్తిని విచారించి అతని వద్ద ఉన్న ఆధార్ కార్డు పరిశీలించగా అతను పాస్టర్ సంగ్మ , 42 సం", మేఘాలయ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతని దగ్గర ఉన్న ఫోన్ నెంబర్ ద్వారా అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి తప్పిపోయిన వ్యక్తిని బయట వేరే లాడ్జిలో హర్బుర్ స్టేషన్ సిబ్బంది అయిన హొంగర్తు HG-96 రమణ గారిని తోడుగా ఉంచి అతనికి అన్ని వసతులు కల్పించి తేదీ 23.02.2023న ఉదయం 07:00 గంటలకు అతని బంధువులకు అప్పగించి ట్రైన్ ఎక్కించి పంపించడమైనది.

తప్పిపోయిన వ్యక్తిని తన కుటుంబం చెంతకు చేర్చిన హర్బుర్ పోలీసులు స్టేషన్ అధికారుల మరియు సిబ్బంది వారి kutumb సభ్యులు కృతజ్ఞత తెలిపారు వారి కృషిని నగర పోలీస్ కమిషనర్ గారు అభినందించారు.

**పంచాంగం**

శనివారం 25 -02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. తదియ ఉ. 07.48
నక్షత్రం : ఉత్తరాభాద్ర తె. 09.10
వర్జ్యం : రా. 09.30 ల 11.04 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

## ధర్మవరంవద్ద రోడ్డు ప్రమాదం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం ధర్మవరం వద్ద బస్సు ప్రమాదం జరిగింది. అనకాపల్లి నుండి తుని వైపు వెళ్తున్న ఆర్.టి.సి బస్సును అదే మార్గంలో వెళ్తున్న పంజాబి లారీ బస్సును వెనుక నుండి బలంగా ఢీకొనడంతో ఆ బస్సు ముందున్న ఆటో ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో విశాఖపట్నం ఇసుకతోట కు చెందిన మడపల్లి వీరయ్య (50) మృతి చెందగా 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆర్.టి.సి బస్సులో ప్రయాణిస్తున్న 48 మంది ప్రయాణికులకు గాను 25 మంది కి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్.ఐ ప్రసాదరావు గాయాలపాలైన వారిని తమ చేతుల మీదుగా ఎత్తుకొని108 లో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నక్కపల్లి ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్.రాయవరం పోలీసులు.

# కోవిడ్‌పై విశ్లేషణ విడుదల చేసిన కేంద్రమంత్రి మాండవీయ

2020 జనవరిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కోవిడ్ -19ను ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించడానికి చాలా ముందు, మహమ్మారి నిర్వహణ సంబంధిత వివిధ అంశాలపై అంతర్గతంగా దృష్టి సారించే ప్రక్రియలు నిర్మాణాలు రూపొందించబడ్డాయి. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం కోవిడ్ -19ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఒక సమగ్ర ప్రతిస్పందన వ్యూహాన్ని అవలంబించడం ద్వారా 'హోల్ ఆఫ్ గవర్నమెంట్' - 'హోల్ ఆఫ్ సొసైటీ' విధానాన్ని క్రియాశీలంగా, ముందస్తుగా, గ్రేడింగ్ పద్ధతిలో అవలంబించింది. వ్యాక్సినేషన్ వల్ల ఆర్థిక ప్రభావం, సంబంధిత అంశాలపై 'ది ఇండియా డైలాగ్' సెషన్‌లో వర్చువల్ గా ప్రసంగించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ విషయాన్ని వెల్లడించారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ఇన్ స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్ నెస్ , యూఎస్ -ఆసియా టెక్నాలజ మేనేజ్ మెంట్ సెంటర్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

'హీలింగ్ ది ఎకానమీ: భారత వ్యాక్సినేషన్, సంబంధిత అంశాలపై ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయడం' పేరుతో స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం, ఇని స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్ నెస్ రూపొందించిన వర్కింగ్ పేపర్ ను కూడా మాండవీయ ఈ సందర్భంగా విడుదల చేశారు.

వైరస్ వ్యాప్తిని నిరోధించే చర్యగా కంటైన్మెంట్ ప్రాంతం ఈ పత్రం చర్చిస్తుంది. వైరస్ ను కట్టడి చేయడంలో టాప్-డౌన్ విధానాని ఖిన్నంగా, బాటమ్ -అప్ విధానం కీలకమని ఇది హైలైట్ చేస్తుంది. కాంటాక్ట్ ట్రేసింగ్, మాస్ టెస్టింగ్, హోం క్వారంటైన్, అవసరమైన వైద్య పరికరాల పంపిణీ, ఆరోగ్య మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం, కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో భాగస్వాముల మధ్య నిరంతర సమన్వయం వంటి క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు వైరస్ వ్యాప్తిని అరికట్టడమే కాకుండా ఆరోగ్య మౌలిక సదుపాయాలను పెంచడంలో సహాయపడ్డాయని స్టాన్ ఫోర్డ్ నివేదిక పేర్కొంది.

కంటైన్మెంట్, రిలీఫ్ ప్యాకేజీ, వ్యాక్సిన్ అడ్మినిస్ట్రేషన్ అనే మూడు అంశాలను ఇది వివరిస్తుంది. కోవిడ్-19 వ్యాప్తిని అరికట్టడం, జీవనోపాధిని కొనసాగించడం, వైరస్ కు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని పెంపొందించడం ద్వారా ప్రాణాలను కాపాడటంలో, ఆర్థిక కార్యకలాపాలను నిర్ధారించడంలో ఈ మూడు చర్యలు కీలకమని పేర్కొంది.

ముసుగొస్తుడూ లేని స్థాయిలో దేశవ్యాప్త వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా భారతదేశం 3.4 మిలియన్లకు పైగా ప్రాణాలను కాపాడగలిగిందని వర్కింగ్ పేపర్ పేర్కొంది. వర్కింగ్ పేపర్ ప్రకారం, వ్యాక్సినేషన్ ప్రచారం ఎల్లప్పుడూ ప్రాణాలను కాపాడటంపైనే సాగింది.కాగా, ఇది 18.3 బిలియన్ అమెరికన్ డాలర్ల నష్టాన్ని నివారించడం ద్వారా సానుకూల ఆర్థిక ప్రభావాన్ని ఇచ్చింది. వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ ఖర్చును పరిగణనలోకి తీసుకున్న తర్వాత దేశానికి 15.42 బిలియన్ డాలర్ల నికర ప్రయోజనం లభించింది.

దేశ ప్రజల ప్రయత్నాలను ప్రశంసించిన డాక్టర్ మాండవీయ, కోవిడ్ పై పోరాటంలో ప్రభుత్వానికి, ఇతర భాగస్వాములకు సహకరించిన పౌరులకు ఈ విజయంలో ఎక్కువ భాగం ఘనత ను ఇచ్చారు. ప్రధాని ముందస్తు లాక్డౌన్ నిర్ణయాన్ని కీలక మలుపుగా అభివర్ణిస్తూ, కోవిడ్-19ను ఎదుర్కోవడానికి టెస్ట్ - ట్రాక్ - ట్రీట్ - వ్యాక్సినేషన్ - కోవిడ్ సముచిత ప్రవర్తన (క్యూబ్) అమలుకు కట్టుబడి ఉండటం, వేగవంతమైన ,బలమైన సంస్థాగత ప్రతిస్పందనను అందించడం అనే ఐదు అంచెల వ్యూహంలో కమ్యూనిటీ ప్రతిస్పందనను ఉపయోగించుకోవడానికి ఇది ప్రభుత్వానికి సహాయపడిందని డాక్టర్ మాండవీయ పేర్కొన్నారు.

భాగస్వాముల మధ్య బలమైన సహకారం అవసరాన్ని పునరుద్ఘాటిస్తూ, కోవిడ్ సంబంధిత పడకలు, మందులు, లాజిస్టిక్స్ అంటే ఎన్ -95, పిపిఇ కిట్లు, మెడికల్ ఆక్సిజన్ పరంగా ఆరోగ్య మౌలిక సదుపాయాలను పెంచడం, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో మానవ వనరులను పెంచడం ,ఈ సంజీవని టెలిమెడిసిన్ సర్వీస్, ఆరోగ్య సేతు, కోవిడ్ -19 ఇండియా పోర్టల్ వంటి డిజిటల్ పరిష్కారాలను మోహరించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని డాక్టర్ మాండవీయ చెప్పారు. నిర్వహించిన 917.8 మిలియన్ల వరకల కంటే అపూర్వమైన రేటుతో వ్యాక్సిన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను పెంచడానికి సమాన ప్రాధాన్యత ఇచ్చినట్లు, వైరస్ వేరియంట్లను పర్యవేక్షించడానికి జీనోమిక్ సర్వైలెన్స్ కోసం 52 ల్యాబ్ల నెట్వర్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ, "ఈ వేగాన్ని పెంచుకుంటూ, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్ ను ప్రారంభించింది, 97% మొదటి మోతాదు , 90% రెండవ మోతాదు కవరేజిని పొందింది, అర్హులైన లబ్ధిదారులకు మొత్తం 2.2 బిలియన్ మోతాదులను ఇచ్చింది. ఈ డ్రైవ్ అందరికీ సమానమైన కవరేజీపై దృష్టి సారించింది, కాబట్టి పౌరులందరికీ వ్యాక్సినేషన్ ఉచితంగా అందించారు. 'హర్ ఘర్ దస్తక్', మొబైల్ వ్యాక్సినేషన్ బృందాలు, కో-విన్ వ్యాక్సిన్ మేనేజ్మెంట్ ప్లాట్ఫామ్ ప్రారంభం వంటి ప్రచారాలు, డిజిటల్ సాధనాలను చివరి మైలు డెలివరీని నిర్ధారించడానికి ఉపయోగించుకున్నారు. లక్ష్యంగా ఉన్న సమాచారం, విద్య కమ్యూనికేషన్ ద్వారా సమాజంలో భయాలను పోగొట్టడం, తప్పుడు సమాచారం ఇన్ఫోడెమిక్‌లను సమర్థంగా నిర్వహించడం మహమ్మారి నిర్వహణ విజయానికి దోహదపడిన అంశాలని కేంద్ర మంత్రి వివరించారు.

వ్యాక్సినేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు దాని ఖర్చు కంటే ఎక్కువ ఉండడం విశేషమని నివేదిక పేర్కొంది. టీకాను కేవలం ఆరోగ్య జోక్యంగా గాకుండా స్థూల ఆర్థిక స్థిరీకరణ సూచికగా పరిగణించాలని సూచించింది. "వ్యాక్సినేషన్ ద్వారా రక్షించబడిన ప్రాణాల మొత్తం జీవితకాల సంపదన (వర్కింగ్ ఏజ్ గ్రూప్) 21.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది" అని వర్కింగ్ పేపర్ హైలైట్ చేసింది. స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం నివేదిక ప్రకారం, "ఈ అన్ని వ్యాక్సిన్ల (కోవాగ్జిన్ అండ్ కోవిషీల్డ్) అభివృద్ధి వైరస్ హానికరమైన దాడితో పోరాడటానికి దేశానికి సహాయపడింది పెద్ద సంఖ్యలో ప్రజలకు టీకాలు వేయడమే కాకుండా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై భారాన్ని కూడా తగ్గించింది".

పౌరుల కోసం ఉపశమన ప్యాకేజీలను ప్రశంసించిన డాక్టర్ మాండవీయ, "కేంద్ర, రాష్ట్ర ,జిల్లా స్థాయిలలో భాగస్వాముల మధ్య నిరంతర సమన్వయం కోవిడ్ -19 ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలకు ఉత్తేజాన్ని ఇచ్చింది" అన్నారు. బలహీన వర్గాలు, వృద్ధులు, రైతులు, నూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మహిళా పారిశ్రామికవేత్తలు తదితరుల సంక్షేమ అవసరాలను తీర్చడంతో పాటు వారి జీవనోపాధికి తోడ్పాటును అందించేందుకు ప్రభుత్వం ఈ ప్యాకేజీని ప్రకటించింది. ఎంఎస్ఎంఇ రంగానికి మద్దతు ఇవ్వడానికి ప్రారంభించిన పథకాల సహాయంతో, 10.28 మిలియన్ల ఎంఎస్ఎంఇ లకు సహాయం అందించామని, ఫలితంగా 100.26 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడిందని, ఇది జిడిపిలో 4.90% అని ఆయన అన్నారు.

మహమ్మారి సమయంలో ఆహార భద్రత కు భరోసా కల్పించినట్లు డాక్టర్ మాండవీయ పేర్కొంటూ, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పిఎంజికెవై) వంటి కార్యక్రమాల గురించి తెలియజేశారు, పీటిని ఇది వర్కింగ్ పేపర్ లో కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. ఎవరూ ఆకలితో ఉండకుండా చూడటంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, 800 మిలియన్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలను పంపిణీ చేసిందని, దీని ఫలితంగా సుమారు 26.24 బిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడిందని నివేదిక తెలిపింది. అదనంగా, పిఎం గరీబ్ కళ్యాణ్ రోజ్గార్ అభియాన్ ప్రారంభం వలస కార్మికులకు తక్షణ ఉపాధి ,జీవనోపాధి అవకాశాలను అందించడంలో కూడా సహాయపడింది.

ఈ పథకం ద్వారా 4 మిలియన్ల మంది లబ్ధిదారులకు ఉపాధి లభించింది, దీని ఫలితంగా మొత్తం 4.81 బిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడింది. ఇది జీవనోపాధి అవకాశాలను కల్పించింది. పౌరులకు ఆర్థిక బఫర్ ను సృష్టించింది అని వర్కింగ్ పేపర్ అభిప్రాయపడింది.

డాక్టర్ మాండవీయ ఈ నివేదిక వెనుక ఉన్న మొత్తం పరిశోధకులు ,విషయ నిపుణుల కృషిని ప్రశంసించారు .కోవిడ్ -19 సంక్షోభానికి వ్యతిరేకంగా మన కీలక వ్యూహాలు తెచ్చిన ఆర్థిక ప్రభావం పరిమాణాన్ని అర్థం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ దీనిని చదవాలని కోరారు. భవిష్యత్తులో వచ్చే మహమ్మారులకు వ్యతిరేకంగా భాగస్వాములు సాయుధం కావడానికి ఇది సహాయపడుతుంది.

కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్, బలమైన రాజకీయ సంకల్పంతో పాటు శాస్త్రీయంగా మద్దతు ,సాక్ష్యాధారాల ఆధారంగా దేశం ప్రతిస్పందన , నిర్ణయాధికార చురుకుదనాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వ వ్యూహాలు దేశ వైవిధ్యాన్ని కూడా కలిగి ఉంటాయని ఇవి నిర్ధారించాయి, వేగంగా మారుతున్న పరిస్థితులకు తన ప్రతిస్పందనను విజయవంతంగా సమీకృతం చేశాయి. దాదాపు అన్ని కోవిడ్ వ్యాక్సిన్లు వాస్తవానికి వ్యాధిని తగ్గించే వ్యాక్సిన్లు అని, వ్యాధిని నిరోధించే వ్యాక్సిన్లు కావని పరిగణనలోకి తీసుకొని, ఆసుపత్రిలో చేరే రేట్లు ,ఇతర కారకాల వంటి సూక్ష్మాంశాలను చేర్చడానికి ఈ అధ్యయనాన్ని రేఖాంక కోణంలో పొడిగించాలని ఆయన సిపారసు చేశారు.

స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ అమిత్ కపూర్, స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ యూఎస్-ఆసియా టెక్నాలజ మేనేజ్మెంట్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రిచర్డ్ డాషర్ ఈ నివేదికను విడుదల చేశారు. ఆరోగ్య కార్యకర్తలు ,పౌరులకు ప్రాధాన్యతనిచ్చే వ్యాక్సినేషన్ డ్రైవ్ ను భారతదేశం విజయవంతంగా ప్రారంభించిందని, భారీ స్థాయిలో ,వైవిధ్యంతో దానిని నిర్వహించిందని బిఎంజెఎఫ్ ఇండియా కంట్రీ ఆఫీస్ డైరెక్టర్ శ్రీ హరి మీనన్ వంటి ముఖ్య వక్తలు నొక్కి చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని హార్వర్డ్ టోచాన్ చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ వి సుబ్రమణియన్ మాట్లాడుతూ, "కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ చురుకుదనం ఆకట్టుకుంటుంది, ప్రత్యేకించి దీనికి ఎటువంటి చారిత్రక ప్రాధాన్యత లేదు" అని అన్నారు. దీన్ని పిల్లలకు కూడా వర్తింపజేయవచ్చని ఆయన తెలిపారు. బయోసైన్స్, బయోఫార్మా రంగాల్లో భారత్ ఎదుగుతున్నదని హార్వర్డ్ యూనివర్సిటీ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ మార్క్ ఎస్సాసిలో అన్నారు.

ఈ విజయం ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఇతర సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి దాని వ్యూహాలను వర్తింపజేయవచ్చు. కోవిడ్ కాలంలో తీసుకున్న వివిధ కార్యక్రమాల ద్వారా చూపిన స్థితిస్థాపకత గురించి ప్రొఫెసర్ రిచర్డ్ డాషర్ వివరించారు. ప్రత్యక్ష ,పరోక్ష నిధుల ద్వారా 280 బిలియన్ అమెరికన్ డాలర్లు (జిఎంఎఫ్ ప్రకారం) ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపింది .రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యాలను పెంచడానికి సహాయపడింది.

# విశాఖ సమాచారమ్

శనివారం 25-02-2023


## అతి పెద్ద శ్రీచక్రాలయం

దేవీపురం (సహస్రాక్షిగా రాజరాజేశ్వరీదేవి)

విశాఖ జిల్లాలోని దేవీపురం - ఇంత పెద్ద శ్రీ చక్రాలయం ప్రపంచం మొత్తంలో ఇంకెక్కడా లేదు.

విశాఖపట్నానికి దగ్గరలో ఉన్న సబ్బవరం గ్రామానికి 5 కి.మీ దూరంలో, నారపాడు గ్రామశివార్లలో తొమ్మిది కొండల నడుమ, పచ్చని తోటల మధ్య, దేవీపురంలోని శ్రీచక్రాలయంలో "సహస్రాక్షి" గా శ్రీరాజరాజేశ్వరీ దేవి భక్తులకు దర్శనమిస్తోంది.

ఇక్కడి ఆలయం అంతా ఒక శ్రీ చక్రమే. ఇంత పెద్ద శ్రీచక్రాలయం ప్రపంచం మొత్తంలో ఇంకెక్కడా లేదు.

"నాకు ఇల్లు కట్టించు!"

న్యూక్లియర్ ఫిజిక్స్ లో డాక్టరేట్ చేసి, ముంబాయిలోని టాటా ఇన్ స్టిట్యూట్ లో శాస్త్రవేత్త గా పనిచేస్తున్న నిష్ఠల ప్రహ్లాద శాస్త్రిని ఈ ఆలయ నిర్మాణానికి అమ్మవారు ఎన్నుకుంది. ఒకసారి ప్రహ్లాదశాస్త్రి గారు హైదరాబాద్ లో బిర్లామందిర్ కు వెళ్ళి, బాలాజిని దర్శించి, ఒకచోట ధ్యానం చేసుకుంటుండగా, వారికి బాలాజి స్త్రీ రూపంలో త్రిపురసుందరిగా దర్శనమిచ్చి "నాకు ఇల్లు కట్టించు!" అని పలికి అంతర్ధానమైనట్లుఅనిపించిందిట.

అప్పుడే కాకుండా మరొకమారు వారికి ధ్యానసమయంలో దర్శనమిచ్చి "ఈ కార్యం నీ వల్లే నెరవేరాలి. జాగ్రత్తగా, దోషరహితంగా, ప్రజలందరికీ మేలు కలిగేలా శ్రీదేవి నిలయం నిర్మించు!" అని ఆదేశించింది.

ప్రహ్లాద శాస్త్రి తమ ఉద్యోగానికి రాజీనామా చేసి స్వస్థలమైన విశాఖపట్నం వచ్చారు.

ఆలయం ఎక్కడ కట్టాలి ?

ఆలయం నిర్మించాలనే సంకల్పంతో 1982 లో 108 రుత్విక్కులతో 16 రోజులు దేవీయాగం చేశారు. ఆ యజ్ఞంలో ఆలయం నిమిత్తం మూడు ఎకరాల భూమి యజ్ఞప్రసాదంగా లభించింది. ఈ విధంగా శ్రీ చక్రాలయ నిర్మాణ స్థలాన్ని త్రిపురసుందరీ దేవి స్వయంగా ఎంచుకుంది. తొమ్మిది కొండల మధ్య, రమణీయంగా, ప్రశాంతంగా ఉన్న ఆ స్థలంలో ప్రహ్లాదశాస్త్రి తిరుగుతూ ఉండగా, ఒకరోజు ఒక అగ్ని గుండంలో మెరుపులతో మెరిసే శరీరంతో 16 ఏళ్ళ అమ్మాయిలా దేవి కనిపించింది. పూజలు అందుకుంది. తనకు అక్కడే ఇల్లు కట్టాల్సిందిగా ఆదేశించింది.

ఆ ప్రదేశంలో తవ్వితే, అగ్నిలో కాల్చిన గుర్తులున్న పంచలోహ శ్రీచక్ర మేరువు లభించింది. దాని గురించి విచారించగా సుమారు 250 ఏళ్ళ క్రితం అక్కడ గొప్ప యజ్ఞం జరిగినట్లు తెలిసింది.

ఆ శ్రీచక్రమేరువును మళ్ళీ భూమిలో నిక్షిప్తం చేసి దానిపై కామాఖ్యపీఠం ప్రతిష్ఠించారు.

ప్రక్కనే వున్న ఎత్తైన కొండమీద శివాలయం కట్టించారు.

ఆలయ సాగసులు :

ఈ దేవీపురం ప్రాంతంలోని శ్రీచక్రమేరునిలయం 108 అడుగుల పొడవు, 108 అడుగుల వెడల్పు, 54 అడుగుల ఎత్తు కొలతలతో నిర్మితమైంది.

ప్రహ్లాదశాస్త్రి ఏకాగ్రతతో, సౌందర్యలహరిలో ఆదిశంకరులు సూచించిన విధంగా, లలితా సహస్రనామ స్తోత్రంలో వాగ్దేవతలు వర్ణించిన విధంగా ఉండేటట్లు, ఆలయ నిర్మాణం పూర్తి చేయించారు.

1990 లో జూన్ 4 వతేదీన మూలవిరాట్ 'సహస్రాక్షి' విగ్రహ ప్రతిష్ఠ జరిగింది.

శ్రీ చక్రాలయంలో బిందు స్థానంలో (మూడో అంతస్తు) పవళించిన సదాశివుని మీద కూర్చున్న, నిలువెత్తు ఆ విగ్రహం కళ్ళలోకి చూస్తుంటే, జీవకళ ఉట్టిపడుతూ, జీవితం ధన్యమవుతుంది. ఆమె చుట్టూ, క్రింది అంతస్తులలో, నక్షత్రాలను పోలిన ఆవరణలు, వాటిలో ఆమె పరివార దేవతలు ఉన్నారు.

నిష్ఠల ప్రహ్లాద శాస్త్రికి ధ్యానంలో గోచరించిన విధంగా ఖగ్గమాల దేవతలకు రూపకల్పన చేసి గంధర్వ మాతృమూర్తులుగా 68 విగ్రహాలను భూమి మీద, 10 విగ్రహాలను మొదటి అంతస్తులోను, రెండో అంతస్తులో 10 విగ్రహాలను సిమెంటు చేసి పెట్టారు. మిగిలిన విగ్రహాలను పంచలోహాలతో చేయించి మూడో అంతస్తులో అష్ట దళ పద్మంలో ఉంచారు. ఇవికాక భూమిమీదే బ్రాహ్మి, మాహేశ్వరీ, కౌమారీ, వైష్ణవీ, వారాహి, మాహేంద్రి, చాముండీ, మహాలక్ష్మి, బాలాజీ, కాళియమర్దన చేస్తున్న శ్రీకృష్ణుడు బిళ పది విగ్రహాలనూ రాతితో చెక్కించి ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలకు భక్తులు అభిషేకాలు చేస్తారు.


**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క ఎంవారు సోలిసులలోని వివరములు మా వెబ్‌సైట్ www.scrailsarathi.gov.in నుండి కూడా చూడవచ్చు.

ఇ- వేలం నోటీస్ నం.: జెబిపివ-14-2022-23, తేది: 22-02-2023

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ వారు ఎవరైనా www.ireps.gov.in ద్వారా 18 సంవత్సరాలు దాటిన పై జాబితా భారత పౌరులు మరియు కంపెనీలు, భద్రపు మంచి డివిజనల్ డివిజన్ యందలి దిగువ తెలిపిన ప్రైవేట్ స్థిరాస్తి పత్ర పాత్రలో స్థానపు మరియు డివిజన్ వ్యాప్తంగా ఎస్‌ఎంలలో ఏజెంట్ కాంట్రాక్టు కొరకు ఈ-వేలంపు ఆహ్వానించుచున్నది.

ఈ-వేలం వివరములు దిగువ ఇవ్వబడినది. ఈ వేలంలో ఏవగలదు ఆస్తుల వివరములు ఈఆర్‌ఓమేనేజర్ వెబ్‌సైట్ యందు చూడవచ్చును.

| కాంట్రాక్టు నంబర్ | వేలం యందు ప్రవాసం చేయుటకు బాలిడ సంఖ్య | వేలం మొత్తములో తేది మరియు తెలుపు సమయం |
|---|---|---|
| పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు | తాడేపల్లిగూడెం వద్ద పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టు | 06/03/2023 గం. 14.30లకు |
| | విద్యుత్తులు | 06/03/2023 గం. 14.40లకు |
| | రైల్వే దొబ్బిబాల్, విజయవాడ | 06/03/2023 గం. 14.50లకు |
| ఎస్‌ఎండర్ టెండర్ | ప్లాట్ నం 12078- (ఎఫ్‌ఎండర్ 1) | 04/03/2023 గం. 11.00లకు |
| | ప్లాట్ నం 12795- (ఎఫ్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17250- (ఎఫ్‌ఎండర్ 1), (ఎఫ్‌ఎండర్ 2), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17282- (ఎఫ్‌ఎండర్ 1), (ఎఫ్‌ఎండర్ 2), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17255- (ఎఫ్‌ఎండర్ 1), (ఎఫ్‌ఎండర్ 2), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17208- (ఎఫ్‌ఎండర్ 1), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17215- (ఎఫ్‌ఎండర్ 1) | |
| ఎస్‌ఎండర్ టెండర్ | ప్లాట్ నం 12743- (ఎఫ్‌ఎండర్ 1) | 09/03/2023 గం. 11.00లకు |
| | ప్లాట్ నం 12744- (ఎఫ్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 12787- (ఎఫ్‌ఎండర్ 1), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17206- (ఎఫ్‌ఎండర్ 1), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 22702- (ఎఫ్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17221- (ఎఫ్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17211- (ఎఫ్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 12709- (ఎఫ్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17231- (ఎఫ్‌ఎండర్ 1), (ఎస్‌ఎండర్ 1) | |
| ఎస్‌ఎండర్ టెండర్ | ప్లాట్ నం 12711- (ఎఫ్‌ఎండర్ 2), (ఎస్‌ఎండర్ 1) | 10/03/2023 గం. 11.00లకు |
| | ప్లాట్ నం 12713- (ఎఫ్‌ఎండర్ 2), (ఎఫ్‌ఎండర్ 2), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 12718- (ఎఫ్‌ఎండర్ 1), (ఎఫ్‌ఎండర్ 2) | |
| | ప్లాట్ నం 12749- (ఎఫ్‌ఎండర్ 1), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17225- (ఎఫ్‌ఎండర్ 1), (ఎఫ్‌ఎండర్ 2), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17219- (ఎఫ్‌ఎండర్ 1), (ఎస్‌ఎండర్ 1) | |
| SLR Leasing | ప్లాట్ నం 12755- (ఎఫ్‌ఎండర్ 1), (ఎఫ్‌ఎండర్ 2) | 11/03/2023 గం. 11.00లకు |
| | ప్లాట్ నం 17247- (ఎఫ్‌ఎండర్ 1), (ఎఫ్‌ఎండర్ 2), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17330- (ఎఫ్‌ఎండర్ 1), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17210- (ఎఫ్‌ఎండర్ 1), (ఎఫ్‌ఎండర్ 2), (ఎస్‌ఎండర్ 1) | |
| | ప్లాట్ నం 17644- (ఎఫ్‌ఎండర్ 1), (ఎస్‌ఎండర్ 1) | |

1. ఈ-వేలం యందు పాల్గొను బిడ్డరు డిజిటల్ సిగ్నేచరీను పొందియుండుట బాధ్యతగా భావించవలెను.
2. బిడర్‌ఐమేన్ నందిని ఈ-వేలం పోటింగ్ మధ్యతరో అనుసంధానం అయ్యేలా బిడ్డరు ఎస్‌ఎంలలో కరెంట్ అకౌంట్ కలిగి ఉండవలెను.
3. ఈ-వేలం యందు పాల్గొనుటకు ఐన్‌ఫీజు జిఎస్‌టి సెక్షన్ 2017 కన్ఫునుసరించి, తద్వారా భారతీయ రైల్వేల యొక్క పి డివిజన్ యందు ఈ-వేలంలో పాల్గొనుటకు ఎటువంటి భౌగోళిక ఆంక్షలుము ఉండవు.
4. ప్రైస్ తెలుసుటకు ఈ-వేలం వేదింలిని ప్రైస్ స్టేటస్ (www.ireps.gov.in) బిడర్‌ఐమేన్ దరఖాస్తు నందిని ఈ-వేలం బిడ్డర్ యందు కలుపు. దయచేసి బాబిలి గమనించి తదనుగుణంగా వేలంలో పాల్గొనవలెను.

బిడర్‌ఐమేన్ పోర్టల్ ద్వారా ఈ-వేలం యందు ఏవైనా ఇబ్బందులు ఎదైనట్లయితే బాబిలి వైస్ల్ అధికార వర్గం ఎటువంటి బాధ్యత వహించదు. బిడ్డరు బిడర్‌ఐమేన్ (www.ireps.gov.in) లో చూపబడిన దరఖాస్తు నందిని వారం రోజ బాబి యందు ఎటు వైపు వేసినప్పటి బాబిలో లిర్డ్‌గిన్ సిలబర్ రింగ్ ద్వారా ప్రారంభ వివరములు తెలుసుకొని మరియు అర్హుల ఎంపికకు ఈ-వేలం విధానం తెలుసుకొని పాల్గొనవలెను.

A0285 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ


## మహేష్‌బాబుతో తమ 'థర్ కే ఆగ్ జీత్ హై' సిద్ధాంతాన్ని పునరుద్ఘాటించిన మౌంటెన్ డ్యూ

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** తమకెదురైన ప్రతి సవాలనూ అధిగమించేలా వినియోగదారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో మౌంటెన్ డ్యూ నేడు, తమ ఉత్సాహపూరితమైన వేసవి ప్రచారాన్ని సూపర్‌స్టార్ మరియు బ్రాండ్ అంబాసిడర్ మహేష్‌బాబుతో ప్రారంభించింది. ఆకట్టుకునే రీతిలో ఉద్విగ్నభరితంగా తీర్చిదిద్దిన ఈ చిత్రం, మౌంటెన్ డ్యూ సిద్ధాంతం అయిన 'థర్ కే ఆగే జీత్ హై'ను కలిగి ఉండటం మాత్రమే కాదు, వినియోగదారులను తమ సీట్లకు అతుక్కుపోయేలా చేస్తుంది. స్ఫూర్తిదాయక కథనం, ఉత్సాహపూరితమైన స్టంట్స్ కలిగి ఈ సూపర్ టీవీసీ , మౌంటెన్ డ్యూ యొక్క సిద్ధాంతం అయిన సవాళ్ల ఎదురైనా జీవితంలో విజయం సాధించాలనే సిద్ధాంతం ముందుకు తీసుకువస్తుంది.

ఈ చిత్రంలో, సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఓ బెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధపడతాడు. గతంలో ఎన్నడూ చూడని రీతిలో ఓ కార్గో విమానం నుంచి ఫ్రీఫాల్ స్టంట్ చేస్తాడు. అత్యంత ఎత్తులో ఉండటం వల్ల సిబ్బంది అంతా అతను సవాలును విజయవంతంగా పూర్తి చేస్తాడా లేదా అన్న ఆందోళనలో ఉంటారు. ఈ చిత్రంలో , ప్రతి ఒక్కరికీ తమ సొంత భయాలు ఎలా ఉంటాయో చూపుతారు. అయితే ఆ భయాలను అధిగమించడానికి వారు ఎలాంటి ప్రయత్నాలు చేయడం ద్వారా మిగిలిన వారికి భిన్నంగా ఉంటారనేది తెలుపుతుంది. ఈ సిద్ధాంతానికి అనుగుణంగా, ఈ స్టంట్‌ను ముగించాలనే సంకల్పంతో , మహేష్ బాబు మౌంటెన్ డ్యూ ఓ గుటక వేయడంతో పాటుగా సాహసానికి సిద్ధమవుతాడు. ఈ చిత్రం ఓ ప్రోత్సాహభరిత సందేశంతో ముగుస్తుంది.

## ఎఫ్.ఆర్.ఎస్ హాజరు పరిశీలించిన పి. ఓ.

**పార్వతీపురం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉద్యోగులు ముఖ ఆధారిత హాజరు వేయాలని బటిపివి ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. శుక్రవారం పాచిపెంట మండలం పనుకు వలస, సాలూరు మండలం ఆన్సంరాజు వలసలో పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ప్రాజెక్టు అధికారి, ఏ. కోనవలస గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల విద్య ప్రమాణాలు ఇంకా మెరుగు పరచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ప్రామాణిక విద్య అత్యావశ్యకం అన్నారు. సిసి రహదారులు, కాలువలు, కరకట్టలను తనిఖీ చేసిన ప్రాజెక్టు అధికారి న్యాయా ప్రమాణాలలో రాజీ పడరాదని స్పష్టం చేశారు.

# ప్రణాళికా విభాగపు "స్పందన" లో 15 ఫిర్యాదులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిది జోన్ల లో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంపై "స్పందన" కార్యక్రమంలో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా కమిషనర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "స్పందన" కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం "స్పందన" కార్యక్రమంలో ఒకటవ జోన్-2, మూడవ జోన్-3, నాలుగవ జోన్-5, ఐదవ జోన్-3, ఆరవ జోన్-1, ఏడవ జోన్-1, మొత్తం 15 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జివిఎంసి పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 81878 97569కు ప్రతిరోజు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందనలోని ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణ అడిగి ఫిర్యాదులు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్లు సంధ్యా రత్నకుమార్, నరేంద్ర నాథ్ రెడ్డి, కె పద్మజ, ఎసిపి లు, టిపిఓ, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి భారత్ విశ్వగురువు. శ్రీభగవంత్

**విజయవాడ, (పీఐబీ):** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) హైదరాబాద్ పదో స్నాతకోత్సవం క్యాంపస్ లోని ఆడిటోరియంలో జరిగింది. కేంద్ర రసాయనాలు, ఎరువులు, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖుబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన కేంద్ర మంత్రి భగవంత్ ఖుబా గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ ఫార్మాస్యూటికల్ రంగం సాధించిన విజయాలు, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో భారతీయ ఫార్మాస్యూటికల్ రంగం పోషించిన పాత్ర వివరించారు. నిజ జీవిత అవసరాలను తీర్చడానికి పరిశోధన ఫలితాల ఉపయోగపడాలని అన్నారు. ఉత్పత్తుల పారిశ్రామికీకరణ ప్రాధాన్యతను మంత్రి వివరించారు.

అమృత్ పాలనలో 2047 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 42 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకుని ఈ దిశగా పని చేస్తున్నారని శ్రీ భగవంత్ ఖుబా అన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని అన్న ధీమాను మంత్రి వ్యక్తం చేశారు.

విద్యార్థులను అభినందించిన కేంద్ర మంత్రి భారతదేశాన్ని ఒకప్పుడు బంగారు పక్షి అని పిలిచేవారని ఇప్పుడు అదే పక్షి విద్య, ఆధ్యాత్మిక, సంస్కృతి తదితర రంగాల్లో గతంలో మాదిరిగానే విశ్వ గురువుగా ప్రపంచాన్ని నడిపించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

నైపర్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ శశి బాలా సింగ్ స్వాగతం పలికారు. 16 ఏళ్ల స్వల్ప కాలంలోనే ఈ సంస్థ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో అడ్వాన్స్ డ్ స్టడీస్, లెర్నింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎదిగిందన్నారు. పరిశోధన, పారిశ్రామిక ప్రాజెక్టులు, విద్యార్థుల ప్రతిభ వంటి అన్ని అంశాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించిన ఎస్ఐఆర్ఎఫ్ 2వ స్థానంలో నిలిచిందన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ సత్యనారాయణ చావా మాట్లాడుతూ ప్రతిష్టాత్మక సంస్థ నెలకొల్పిందించిన మూల విలువలు గొరవిస్తూ దేశాభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు. . గ్రాడ్యుయేట్లు సంస్థ ఖ్యాతిని ఇనుమడింప జేయాలని, భవిష్యత్ ప్రయత్నంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

స్నాతకోత్సవంలో మొత్తం 187 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. 25 మంది పీహెచ్ డీ, 162 మంది ఎంఎస్ (ఫార్మా), ఎంబీఏ (ఫార్మా) పట్టాలు స్వీకరించారు. యాదవ్ విశాల్ వయనాథ్ (ఎంఎస్), అంకితా సాహిబ్రావ్ ఖైర్నార్ (పీవి), బెంటు ప్రియా మౌనిక (పీసీ), కే కావ్య ప్రహర్ష (ఆర్ఏ), రిమ్మా నూరిన్ (పీఈ), గిరాసే ప్రదీప్ వానాభావు (పీటీపీసీ), దోన మోల్ సన్నీ (పీఎం), గుండెల్లి పనీష (ఎండీలు) బంగారు పతకాలు సాధించారు. . 2020-22 బ్యాచ్ కి గాను సభియా సుల్తానాకు ఉత్తమ ఆల్ రౌండర్ స్టూడెంట్ గా డైరెక్టర్ మెడల్ లభించింది.

నైపర్-హైదరాబాద్ చైర్మన్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు, పరిశ్రమకు చెందిన పలువురు సభ్యులు, అన్ని నైపర్ సంస్థల డైరెక్టర్లు , నైపర్-హైదరాబాద్ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్ఎఒజి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాడనర్సాపురం, కొత్తపట్నం, కొప్పుగొండుపాలెం, చిన్నకళవాలపల్లి, కొత్తపేట, గోవిందపురం, వాడపాలెం, ఎన్ఎఒజి నిర్వాసిత కాసిల ఎన్ఎఒజి నిర్వాసితులు నేటికి 117 రోజులు నుండి తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన నిర్వహిస్తున్నారు. వీరి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయి. సమస్యలను పరిష్కరించాల్సిన జిల్లా అధికార యంత్రాంగం ఉదాసీనంగా వుంది. దేశ రక్షణ కోసం తమ భూములను, మత్స్యకారుల జీవనాధారాన్ని ఇస్తున్న సముద్రం మరియు శారద, వరహానదిని త్యాగం చేశారు. వారికి ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇవ్వకుండా జలబలం చేస్తున్నారు. దీనిని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాల్సింది పోయి మేనేజిమెంట్ లెక్కిస్తున్నారు. దిగువ స్థాయి అధికారులతో తూతూ మంత్రంగా సమావేశాలు నిర్వహించి నిర్వాసితుల డిమాండ్లను పరిష్కరించాలని మాస్తున్నారు. ఇది సరైనదికాదు. తేది : 08%--02--%2023న పిపరోన్ ఏడి, డిప్యూటీ కలెక్టర్ అనకాపల్లి ఆర్డీఒలు నిర్వాసిత నాయకులతో జరిపిన చర్చల యొక్క మినిట్స్ కాపీని ఈ రోజు విడుదల చేశారు. ఆ మినిట్స్‌లో పొందుపర్చిన అంశాలు ఆమోదయోగ్యంగా లేవు.

వాడనర్సాపురం, కొత్తపట్నం, వాడపాలెంలో చేపలు వేటాడే బోట్లకు రూ.2,50,000/%--%లు పన్‌డెమ్ ఫ్యాకేజి ఇచ్చుటకై నిర్ణయించడమైనది. ఒక బోటు తయారు చేయడానికి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెరుగుంచే అతి తక్కువ డబ్బులు ఇవ్వడం అన్యాయమైనది. వాడపాలెంకు సంబంధించి వేటాడే మత్స్యకారులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేమని చెప్పడం తీవ్ర అన్యాయం. ఎన్ఎఒజి నిబంధనలకు భిన్నంగా కారడ నదిలోకి బోట్లు వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించడం ఎంత వరకు సమంజసం. ఎన్ఎఒజి నిబంధనల ప్రకారం 7.5 ఎరినాటికల్ మైళ్ల బోట్లును షిపుట్ చేయడానికి హక్కుం జారీ చేశారు.

వాడనర్సాపురం, కొత్తపట్నం గ్రామాల్లో అర్థమ్మెలన మత్స్యకార కుటుంబాలకు మాత్రమే 10 నెలల పాటు నెలకు రూ.13వేలు చొప్పున రూ.1,30,000/- ప్యాకేజి ఇస్తామని ప్రకటించారు. అర్థమ్మెలన వారి జాబితాను ప్రకటించకపోవడం విడ్డూరంగా వుంది.

కొప్పుగొండుపాలెం నిర్వాసిత పంచాయితీలలో ఒకటిగా వుంది. ఈ గ్రామం మట్టూ నేపీ రక్షణ గోడ కట్టడంలో ఉపాధి కోల్పోయారు. వీరికి నష్టపరిహారం ఇవ్వడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు ప్రకటించారు. అందులో 5 నెలలు మాత్రమే ఎక్స్‌గ్రేషియా ఇచ్చుటకు ప్రతిపాదనలు పంపినట్లు తెలియజేశారు. ఇది పచ్చిదుర్మార్గమైనది.

చిన్నకళవాలపల్లి, కొత్తపేట, గోవిందపాలెంలను నిర్వాసిత గ్రామాలుగా గుర్తించడంలో మొదటి నుండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వారి భూములు, ఉపాధి కోల్పోయిన వారికి నిర్వాసిత ప్యాకేజి ఇవ్వమని ఆందోళన చేస్తూంటే ఎన్ఎఒజి రెండో దశలో తప్ప ఈ దశలో ఇవ్వమని కరాఖండిగా చెప్పడం అన్యాయం.

ఎన్ఎఒజి నిర్వాసిత కాలనీల్లోన వేల్పుగుంటపాలెం, దేవళ్ళపాలెం, పిసినిగొట్టిపాలెం, రేవువాతాడలకు సంబంధించి 407 కుటుంబాలతో కాలనీ ఏర్పడిదేడి. వారి జీవనభృతి కోసం కనీసం ప్రస్తావన కూడా లేకపోవడం దుర్మార్గం.

నిర్వాసితుల డిమాండ్లు పరిష్కరించే దిశలో కాకుండా వారికి మరింత అన్యాయం చేసే విధంగా మినిట్స్ వుంది.

# 12 వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** తూర్పునియోజకవర్గం శానససభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సత్యాసి రావు సూచనలతో 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో జ్యోతి నగర్, అంబేత్కర్ నగర్ నుందరయ్య - 2 లో ఉన్న పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. వేపాడ చిరంజీవి రావు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒమ్మి అప్పలరాజు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో విశాఖ పార్లమెంట్ అర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, , 12 వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం దువ్వి తాతారావు , నమ్మి గణేష్ , డి. ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల టీడీపి అత్యంత సమావేశం

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల టిడిపి అత్యవసర సమావేశం శనివారం ఉదయం 10 గం. లకు మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అధ్యక్షంలో వారి స్వగృహం వెన్నెలపాలెం లో నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ సర్పంచులు,నాయకులు , మహిళ కార్యకర్తలు అందరూ తప్పక హాజరు కావాలని పీయ్యపు చిన్న కోరుతున్నారు.

## మీడియా వారధిగా వ్యవహరించాలి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మీడియా వారధి గా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు అల్లుమల్లు ఏలియా అన్నారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో AP EXPRESS TV న్యూస్ ఛానల్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఛానల్ ఎండీ షేక్ సలీమ్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఏలియా తో పాటు యూనియన్ నాయకులు రెడ్డి ఒమేష్, వేమగిరి నూకరాజులు పాల్గొని పలు విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. మీడియా నిష్పక్షపాతంగా సేవలందిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. నూతనంగా ప్రారంభమైన ఏపీ ఎక్స్ ప్రెస్ ఛానల్ నిజాయితీ తో కూడిన వార్తలు అందిస్తూ ప్రజలకు చేరువ కావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఛానల్ కో ఆర్డినేటర్స్ రాకేష్, లక్ష్మి నాగేంద్ర, స్వరూప్, రిపోర్టర్స్ అజత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మొరేట్లకు ఊత కార్మికులకు మోత కలిగించే బిజెపి బడ్జెట్ ను వ్యతిరేకించండి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రైతులకు బిజెపి ప్రభుత్వం అన్యాయం చేసి, ఉద్రిక పనులకు నిధులు తగ్గించి, విద్య వైద్య రంగానికి నిధుల కోతలు పెట్టి 37 శాతం నుండి 25 శాతానికి ప్రభుత్వ బడ్జెట్ ను కార్పొరేట్ల బడ్జెట్ గా మలచి కార్మికులపై ఆర్థిక భారం మోపేటట్లు బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని, దీన్ని ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె సుబ్బారావమ్మ విజ్ఞప్తి చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ బడ్జెట్ను వ్యతిరేకిస్తూ సిపిఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం పార్వతీపురం స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఓ.ఆనందుకు వినతిపత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా సుబ్బారావమ్మ మాట్లాడుతూ జిల్లాలో 14 రోజుల్లో ముగ్గురు గిరిజన విద్యార్థులు మరణించడం చాలా బాధాకరమని ప్రభుత్వ ఉన్నత అధికారుల నిర్లక్ష్యపు పైపలాలే వీటికి కారణమని వాపోయారు. విద్యార్థులు మరణించి 15 రోజులు గడుస్తున్న నేటికీ బిడిఓ అధికారులు స్పందించి విద్యార్థుల మరణాలపై విచారణ చేపట్టడం గాని, కుటుంబానికి తగిన పరిహారం ప్రకటించడం గాని చేయకపోవడం చాలా విచారకరమని, కనీసం ఆయా వసతి గృహాలను నేటి వరకు సందర్శించడం కూడా చేపట్టకపోవడం దురదృష్టకరమని అన్నారు. గిరిజనుల పట్ల అధికారుల నిర్లక్ష్యపు వైఖరి స్పష్టమవుతుందని వాపోయారు. సంక్షేమ పథ్ర గ్రహాలలో, పాఠశాలలో ఏఎన్ఎంలను నియమించి, పౌష్టికమైన ఆహారం అందించి విద్యార్థుల మరణాలకు సష్టపరిహారం ప్రకటించి, అందించాలని డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏనుగుల వలన జిల్లాలో పంట నష్టాలు ప్రాణ నష్టాలు నిరంతరం జరుగుతున్న అటవీశాఖ అధికారులు, మంత్రులు వాటిని తరలించే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమని పంట ప్రాణ నష్టాలు వాటిల్లిన వారికి తగిన నష్టపరిహారం కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వం ప్రజల పట్ల వ్యవహరిస్తున్న కపట మోసపు విధానాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొమరాడ రాయగడ రోడ్డు మార్గ మధ్యలో తరచుగా ఆనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాటిపై ప్రత్యేక దష్టి పెట్టి పనులు చేపట్టాలని, బుధవారం జరిగిన ఆటో లారీ రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం బడ్జెట్ పై మాట్లాడుతూ బడ్జెట్ సైజు భారీగా పెంచి రైతుకు కేటాయింపులు తగ్గించడం రైతులపై పరోక్షంగా దాడి చేయడం, రైతులను నాశనం చేసే కుట్రలో భాగమని బడ్జెట్లో పంటలకు కనీస మద్దతు ధర పూసే లేదని మోడీ దేశాన్ని అప్పుల పాలు చేసి ఆదాని అంబానీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దారా దత్తం చేస్తుందని వపాయారు. బిజెపి రాష్ట్రాన్ని ద్రోహం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆదాని అక్రమాలకు మద్దతు తెలుపుతుందని రాష్ట్రంలో కారు బొకగా వేల ఎకరాలను అప్పగిస్తుందని తెలిపారు. కాకులను కొట్టి గద్దలను వేసినట్లు ప్రజల డబ్బును కార్పొరేట్ల వశం చేస్తుంది కేంద్ర ప్రభుత్వం కరోనాలో అన్ని దేశాలు ఆ దేశ ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తుంటే మోడీ దేశ ప్రజలకు ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదని అప్పుచేసిన 98 లక్షల కోట్లు పెట్రోల్ డీజల్ గ్యాస్ ధరలు పెంచి జనం నుండి లాగిన 30 లక్షల కోట్లు జిఎస్టి పన్నుల ద్వారా వేసి ప్రజలను పీడించిన డబ్బు పరిశ్రమలు ఎల్ఐసి బ్యాంకుల పేర్లు అమ్మిన డబ్బంతా ఆదానే అంబానీ తన కార్పొరేట్ మిత్రులకు వివిధ రూపాల్లో అందిస్తుందని ప్రస్తుతం ప్రతి భారతీయ పౌరుని పెరిగిన 1.25 లక్షలు అప్పు ఉందని తెలిపారు. కావున మోడీ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ మోసపూరితమైన బడ్జెట్ను దేశ ప్రజలందరూ ఖండించాలని, వెంటనే బడ్జెట్లో తగు మార్పులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి ఇందిరా, జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ పట్టణ కమిటీ సభ్యులు బి మురిబాబు ఎస్ ఉమామహేశ్వరరావు, రెడ్డి శ్రీదేవి, పి రాజేశ్వరి మరియు రాము, సింహాచలం, జ కృష్ణ, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ మహిళా రైతులకు శిక్షణా కార్యక్రమం

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం రాయపోలు గ్రామంలో మహిళా రైతులకు పోషక ఆహార విలువ ఆధారిత ఉత్పత్తిలో తయారీ మరియు వినియోగంపై జిల్లా వనరుల కేంద్రం అనకాపల్లి వారు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి గౌరీ మహిళా రైతులకు చిరుధాన్యాల ఉత్పత్తి వినియోగం మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల అవశ్యక మొదలగు అంశాలపై మహిళా రైతులకు అవగాహన కల్పించారు.

జిల్లా వనరుల కేంద్రం dda T దాసు మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలను ప్రతి రైతు సాగు చేసుకో నీ చిరుధాన్యాల ఉత్పత్తిని పెంచుకోవడంతో పాటు మహిళా రైతులు గ్రూపులుగా ఏర్పడి చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీతో అవగాహన ఏర్పరచుకొని ఉపాధి అవకాశాలుగా మలుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో చోడవరం ఏ.డి.ఏ రవీంద్ర మాట్లాడుతూ తక్కువ రసాయన ఎరువులు పురుగు మందులు వాడి పంటలు పండించాలని సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పంటలు పండించాలని ఆరోగ్యాన్ని పరిరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాగి, జొన్న, సామ, కొర్ర, వరిగ, ఆరిక మరియు నజ్జ వంటి చిరుధాన్యాలతో తయారుచేసే వివిధ ఉత్పత్తులకు సంబంధించిన పుస్తకాలను కూడా మహిళా రైతులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో @o E పావని, T తులసీమని P. విజేత గారు గ్రామ సర్పంచ్ రామునాయుడు X Zptc సూర్యనారాయణ, వ్యవసాయ సహాయ కారులు a. ఉమామహేశ్వ రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాము నాయుడు మాట్లాడుతూ m.g n.regs కార్యక్రమాన్ని వ్యవ సాయానికి అనుసంధానం చేయవల సిందిగా కోరడం జరిగింది.

## ఉపాధ్యాయులకు న్యాయం చెయ్యండి: ఏపీటీఎఫ్

**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన దశల వారి పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొడు గంగరాజు అన్నారు. సిపిఎస్ రద్దు చేసి, ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయడంతో పాటు పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలి అంటూ చింతపల్లి, జికే విధి, కొయ్యూరు మండలాలకు చెందిన ఉపాధ్యాయులతో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఒకరోజు ఉద్యమ (ధర్నా) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తక్షణమే సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయడంతో పాటు, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని, ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలని, ఉపాధ్యాయులకు బోధ నేతర పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలని, 11వ వేతన సవరణలోని ఆ సంగతాలను తొలగించాలని, పెండింగ్ లో ఉన్న 3 డిఎ లను వెంటనే మంజూరు చేయాలని, ప్రతి నెల ఒకట్ తేదీన జీతాలు చెల్లించాలని, ఉపాధ్యాయులను పని సర్దుబాటు పేరుతో గిరిజన అక్రమ డిప్యూషన్లను వెంటనే రద్దు చేయాలని, పిఎఫ్, ఏపీజిఎల్ఐ, జిఐఎస్ రుణాలు తక్షణమే చెల్లించాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దు చేయాలని, భాశీగా ఉన్న 50 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనే సుమారు 17 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. నాడు ప్రతిపక్ష హోదాలో పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన వారం రోజులలో సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని తీసుకువస్తానని, ఉద్యోగస్తులకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేసేందుకు ఏపీఎఫ్ఎ సిద్ధంగా ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా కార్యదర్శి కిట్టంగి పెద్దబ్బాయి, జిల్లా ఉపాధ్యక్షులు దేవురు శశి కుమార్, మండల అధ్యక్షులు తగ్గి అప్పన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి పాంగి బాబురావు, మండల గౌరవ అధ్యక్షులు లోచెల చిట్టి నాయుడు, కార్యవర్గ సభ్యులు కిట్టంగి ప్రసాద్, గేమ్మెలి కామేశ్వరరావు, గణపతి, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ పై చంద్రబాబునాయుడు సంచలన వ్యాఖ్యలు

**గుంటూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైసిపి అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాయిని చంపిన విధానం, ఆడిన నాటకం కూడా ఎవరూ ఊహించలేరని చంద్రబాబు అన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగిన రాత్రి అవినాష్ రెడ్డి ఇంట్లోనే ఏళ్లందరూ ఉన్నారని సీబీఐ రిపోర్టు ప్రకారం తెలుస్తోందని చంద్రబాబు చెప్పారు. అక్కడే అందరూ ఉండి గొడ్డలి కూడా తెప్పిచ్చారని, అక్కడి నుంచి వెళ్లి రాత్రి వివేకను చంపి మళ్లీ అవినాష్ ఇంటికి వచ్చారని, అవినాష్ రెడ్డి లోటస్ పాండ్‌కు ఫోన్ చేశారని సీబీఐ దాఖలు చేసిన కౌంటర్‌లో ఉందని చంద్రబాబు వెల్లడించారు. ఫోన్ చేసి అన్ని అడిగిన తర్వాత నాటకానికి తెరతీశారని చంద్రబాబు ధ్వజమెత్తారు.వివేకాను గుండెపోటు వచ్చిందని, రక్తపు వాంతులని నాటకం ఆడారని, ఒక నరహంతకుడికి ఓట్లు వేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఆ రోజు జగన్ వివేక హత్యపై సీబీఐ విచారణ కోరాని, సేవర్ లో నారాసుర రక్తచరిత్ర అని రాశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసినా కూడా వేరే వాళ్లపై తప్పును వేశారని, భయంకరమైన ఆలోచన చేస్తుంటేనే కంపరం పుడుతుందని చంద్రబాబు మండిపడ్డారు. వివేకానందరెడ్డి పీళ్ల అధికారానికి అడ్డం వచ్చారని, అవసరమైతే హర్మలకు పార్థమెంట్ ఇవ్వందని, అవినాష్ రెడ్డికి జమ్ములమడుగు ఇవ్వమని గట్టిగా ఒత్తిడి పెంచుతున్నారని, ఆ అడ్డంకిని లేకుండా తొలగించుకోవాలని ఆ రాత్రి వివేకను చంపేశారని, జగన్ ఇంటికి ఫోన్లు చేసి మాట్లాడుకున్న తర్వాత గుండెపోటు కింద చిత్రికరించి సాక్షి న్యూస్ లో వేసి ప్రచారం చేశారని చంద్రబాబు ఆరోపించారు. ఇప్పుడు కొత్త డెక్కాలజీ వచ్చిందని, జగన్ ఊహించి ఉండని తాను తగులుకుంటాడని చంద్రబాబు ఎద్దేవా చేశారు. కుట్రదారులు ఉన్నది, కుట్ర చేసిన తర్వాత వచ్చింది అవినాష్ రెడ్డి ఇంటికే అని అన్నారు. అక్కడి నుంచి లోటస్ పాండ్ కు ఫోన్ చేశారని చంద్రబాబు మండిపడ్డారు.

## బాలికల కోసం అద్దిరిపోయే స్కీం

**లక్నో:** ఉత్తర ప్రదేశ్ లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం బాలికా సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. వారికోసం ప్రత్యేకంగా బడ్జెట్ ను కేటాయించింది. బడ్జెట్ వెలువ 1,050 కోట్ల రూపాయలు. ఆ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి సురేష్ కుమార్ ఖన్నా.. ఈ పథకాన్ని 2023-2024 బడ్జెట్ ప్రతిపాదనల్లో పొందుపరిచారు.

ఇటీవలే ఆయన రాష్ట్ర బడ్జెట్ ను శాసన సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో బాలికా సంరక్షణ కోసం ప్రత్యేకంగా కన్యా సుమంగళ యోజన పథకాన్ని ప్రకటించారు. ఈ పథకానికి 1,050 కోట్ల రూపాయలను కేటాయించినట్లు చెప్పారు. దీని కింద కుమార్తెలు ఉన్న ఒక్క కుటుంబానికి 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇస్తుంది యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.

ఆరు విడతల్లో లబ్ధిదారులు ఈ మొత్తాన్ని అందుకుంటారు. బాల్యంలో వ్యాక్సినేషన్ ను పూర్తి చేసుకున్నప్పుడు, 1, 5, 9 తరగతుల్లో చేరినప్పుడు, గ్రాడ్యుయేషన్ ను పూర్తి చేసుకున్నప్పుడు.. ఇలా ఆరు విడతల్లో యోగి ప్రభుత్వం వారికి 15,000 రూపాయల మొత్తాన్ని చెల్లిస్తుంది.

ఈ పథకం కింద ఇప్పటికే 1.25 లక్షల మంది తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. లబ్ధిదారులు తమ వివరాలను నమోదు చేయించుకోవడానికి యోగి సర్కార్.. ప్రత్యేకంగా వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కన్యా సుమంగళ యోజన కింద ఆర్థిక సహాయాన్ని పొందాలనుకునే వారు ఉత్తర ప్రదేశ్ లో శాశ్వత చిరునామాను కలిగి ఉండాలి. ఆ కుటుంబంలో ఇద్దరు కుమార్తెలకు మించి ఉండకూడదు. వార్షిక ఆదాయం మూడు లక్షల రూపాయల లోపే ఉండాలి. కవలలకు కూడా వర్తింపజేసింది ప్రభుత్వం.

కవలలో పాటు మూడో అడబిడ్డకు కూడా కన్యా సుమంగళ పథకానికి అర్హురాలే అవుతుందని తెలిపింది. ఈ పథకంలో పాటు మహిళల కోసం అమలు చేస్తోన్న వేర్వేరు పథకాల కింద 4,032 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇందులో సామూహిక వివాహాలను నిర్వహించడానికి 600 కోట్ల రూపాయలు, మ్యారేజ్ గ్రాంట్ స్కీమ్ కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి మరో 150 కోట్ల రూపాయలను యోగి ప్రభుత్వం 2023-24 వార్షిక బడ్జెట్ లో కేటాయించింది.

## ఘోర రోడ్డు ప్రమాదం.. 11 మంది మృతి

చత్తీస్‌గఢ్‌లోని ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బాటాపరాలోని బలోదా బజార్‌లోని అర్జుని ప్రాంతంలో అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో 11 మంది మరణించారు. లారీ, పికప్ ఢీకొన్న ఘటనలో నలుగురు చిన్నారులు సహా 11 మంది చనిపోయారు. ఈ ప్రమాదంలో 20 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గాయపడిన ముగ్గురినీ మెరుగైన చికిత్స కోసం రాయ్‌పూర్‌కు తరలించారు.

ఇది భటపరా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి లారీ, పికప్ వాహనం ఢీకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ శుక్రవారం బలోదా బజార్-భటపరా రోడ్డులో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ ఘటనలో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, మృతుల కుటుంబాలకు అన్ని విధాలా సాయం అందించాలని జిల్లా యంత్రాంగం అధికారులను సీఎం బఘెల్ ఆదేశించారు.ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పికప్ వాహనంలో ఉన్నవారంతా ఓ పంక్షన్‌కు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రెండు వారాల క్రితం కంకేర్ జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటోను ట్రక్కు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు.

తమిళనాడుని కృష్ణగిరి జిల్లా కావేరిపట్టంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బదుగురు మరణించారు. మరో ఆరుగురు గాయపడగా.. వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ట్రాక్టర్ ను మినీ బస్సు వేగంగా ఢీకొట్టంతో ఈ ప్రమాదం జరిగింది.

## బీమా ఒప్పందాల్లో ఏఎస్ 117 ప్రమాణాలపై జీవిత బీమా పరిశ్రమతో ఎన్ఎఫ్ఆర్ఏ సమావేశం

**విజయవాడ, (పీఎబీ):** నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ (ఎన్ఎఫ్ఆర్ఏ) కార్యనిర్వాహక వర్గం, జీవత బీమా పరిశ్రమకు చెందిన సభ్యులతో నిన్న సమావేశం నిర్వహించింది. బీమా ఒప్పందాల్లో పారదర్శకత పెంచడానికి ఇండ్ ఏఎస్ 117 ఆశిస్తున్న ప్రతిపాదిత మార్పుల గురించి చర్చించింది. ఇర్దాయ్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ అకౌంటింగ్ స్టాండర్డ్ బోర్డ్ జారీ చేసిన అకౌన్సత్వ ప్రవంచ స్థాయి ప్రామాణిక నిబంధనలైన ఐఎఫ్ఆర్ఎస్ 17 ఇన్సూరెన్స్ ఒప్పందాల ఆధారంగా ఇండ్ ఏఎస్ 117 ప్రమాణాలను రూపొందించారు. వాస్తవానికి, 2017 మేలో జారీ చేసిన ఐఎఫ్ఆర్ఎస్ 17 ప్రపంచవ్యాప్తంగా 1 జనవరి 2023 నుండి అమలులోకి వచ్చింది. ఇన్సూరెన్స్ నిబంధనల్లోని కఠిన నియమాలు, లాభదాయకత, ఆర్థిక స్థితిగతులను బాగా అర్థం చేసుకోవడానికి పెట్టుబడిదార్లకు ఇది సాయపడుతుందని భావిస్తున్నారు.

2018 నుంచి ఉన్న ప్రజాభిప్రాయ సేకరణలతో పాటు ఇండ్ ఏఎస్ 117 కోసం ఐసీఏఐ నుంచి ప్రతిపాదనను ఎన్ఎఫ్ఆర్ఏ అందుకుంది. ఐసీఏఐ జారీ చేసిన ముసాయిద పత్రాలపై దేశంలోని జీవత బీమా సంస్థలు తమ ప్రతిస్పందన తెలియజేశాయి. బీమా సంస్థలకు చెందిన బీమా & పెట్టుబడి ఒప్పందాల ప్రత్యేక లక్షణాలను అర్థం చేసుకోవడానికి ఇండ్ ఏఎస్ 117ను ప్రత్యేకంగా రూపొందించారు. బీమా సంస్థల ఆర్థిక నివేదికల్లోని విషయాలను తెలియజేస్తుంది.

ఎన్ఎఫ్ఆర్ఏ చైర్‌పర్సన్ దా.అజయ్ భూషణ్ పాండే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బీమా పరిశ్రమ పోషించే ప్రధాన పాత్ర గురించి మాట్లాడారు. ఐఏఎస్‌బీ అధ్యయనం ప్రకారం, 2015లోని లిస్టెడ్ కంపెనీల మొత్తం ఆస్తుల్లో 12 శాతం బీమా కంపెనీవేని, $13 ట్రిలియన్ ఆస్తులు ఈ పరిశ్రమకు ఉన్నాయని చెప్పారు. బీమా రంగం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ అనుసరించిన పద్ధతులు, పాటించిన ప్రమాణాలను అభినందించడం చాలా ముఖ్యం అన్నారు.

ప్రతిపాదిత ఇండ్ ఏఎస్ 117పై విస్తృత సంప్రదింపులు జరిగాయి. సామర్థ్యాన్ని పెంచడం, సంసిద్ధత, నిపుణులను (గణాంక, సాంకేతిక బృందాలు) నియమించుకోవడం, కంపెనీలను సన్నద్ధం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలపై ఇర్దాయ్ ప్రతినిధులు, జీవత బీమా పరిశ్రమ సభ్యులు వారి అలోచనలు అందించారు, చర్చలు ఫలవంతంగా జరిగాయి.

## తేదేపా బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : పీర్లా

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడదరంబీ మరియు విశాఖపట్నం పార్లమెంటు అధ్యక్షులు , గాజువాక మాజీ తెలుగుదేశం శాసనసభ్యు పల్లా శ్రీనివాసరావు తో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పలువురు ఓటర్లకు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, గంతకోరు అప్పారావు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ప్రచార కార్యక్రమం విజయవంతం చేశారు.

# ప్రజా ప్రాణ రక్షణే ముఖ్యం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజా ప్రాణ రక్షణ ముఖ్యమని, రహదారి భద్రతా నియమ, నిబంధనలను అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.విద్యా సాగర్ నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రవాణా శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వాహనం లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లడం నేరమన్నారు. రెప్పపాటు అజాగ్రత్త నిండు ప్రాణాలను బలిగొంటుందన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చే వరకు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రయాణికులతో పాటు కుటుంబ సభ్యుల జీవితం మీపై ఆధారపడి ఉందని గుర్తెరగాలన్నారు. డ్రైవింగ్ లో నిష్ణాతులైనప్పటికీ ఆటోలో ముందు, వెనుక అధిక లోడ్ వేసి ప్రమాదాలకు గురవుతున్నారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రహదారి భద్రత నియమ, నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని, అతిక్రమించిన వారిపై అపరాధ రుసుము, చాలానాలు విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. లైసెన్స్ లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, లేని వారికి డ్రైవింగ్ మెగా మేళాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం అందించే బీమా పథకాలపై అవగాహన కల్పించి ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ లో నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఆటోలు నిలిపే స్థలాలను కేటాయిస్తామని, రహదారి నిబంధనలు తూచా తప్పక పాటించాలని సూచించారు. అధిక లోడుతో ప్రయాణించే ఆటోల ఫోటోలు తీసి సామాన్యులు కూడా తమ దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రత్యేక మొబైల్ నెంబర్ ను ప్రకటిస్తామని తద్వారా చలానాలు నమోదు చేస్తామని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాలు నివారణకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ సహకరించి ప్రమాదాల రహిత జిల్లాగా నిలిచేందుకు బాధ్యత వహించాలని కోరారు. డ్రైవర్లకు ఆకారణంగా ఇబ్బందులకు గురి చేస్తే తన దృష్టికి తీసుకురావచ్చు అని చెప్పారు.అదనపు పోలీస్ సూపరింటెండెంట్ డా, ఓ.దిలీప్ కిరణ్ మాట్లాడుతూ ప్రతుకులెతువు కోసం రహదారి నిబంధనలను అతిక్రమించవద్దని, ప్రాణాలు విలువైనవని కాబట్టి ఏకాగ్రతతో వాహనాలను నడపాలని కోరారు. ప్రజా రక్షణకు,ప్రమాదాల నివారణకు పట్టణ ప్రాంతాల్లోని అవసరమైన చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా ప్రత్యేక నిఘా నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా రవాణా శాఖ అధికారి సి. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రత నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. నిబంధనలకు లోబడి ప్రయాణికులను అనుమతించాలని, అతిక్రమించే వారిపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లు యూనిఫాంను ధరించి బాధ్యతను ప్రతిక్షణం గుర్తించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం, పాలకొండ డీఎస్పీలు ఏ. సుభాష్, జి.కృష్ణా రావు, సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎమ్.శశి కుమార్, ఎన్.రమేష్ కుమార్, వర ప్రసాద్, కాశీరాం నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, డ్రైవర్ యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రచారం ప్రారంభం

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** మార్చి 13 వ తేదీ న జరగబోతున్న ఉత్తరాంధ్ర మూడు జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎలక్షన్‌కి తెలుగుదేశం పార్టీ తరపున మన డాక్టర్ వేపాడ చిరంజివి రావు అభ్యర్థి అయిన తరువున కశింకోట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈరోజు ఉదయం 9 గం" లకు ప్రచారం మొదలు పెట్టి మొదటిగా సుభచుచకంగా మొదటి ఓటు వైశ్యులు అడగడం జరిగినది తరువాత ప్రచారం మొదలు పెట్టాము.

## ఎం.సి.ఎం.సిని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి మరియు స్థానిక సంస్థల శాసన మండలి సభ్యుల ఎన్నికల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీని ఎన్నికల పరిశీలకులు జె.శ్యామలరావు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ తో కలిసి సందర్శించారు. ఎన్నికల సమగ్ర సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని, మీడియాకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారి మరియు డి.పి.ఆర్.ఓ కె.బి.ఎం.సింగ్ ను పరిశీలకులు సూచించారు. ఈ సందర్భన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ బి.నవ్య, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ పనులు వేగవంతం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వివిధ ప్రాజెక్టుల క్రింద పునరావాస పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. ఆర్ అండ్ ఆర్ పనులపై రెవెన్యూ, కార్యనిర్వహణ శాఖలతో జిల్లా కలెక్టర్ కార్యాయంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీలో మంజూరైన పనులు, వాటి ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పెండింగ్ లో ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, గిరిజన సంక్షేమ శాఖ, ఆర్ అండ్ బి, ఆర్. డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారులు వరునగా జె. శాంతీశ్వర రావు, ఎం.జేమ్స్, ఓ. ప్రభాకర రావు, తోటపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారి జి. రామచంద్ర రావు, తహశీల్దార్లు, గృహ నిర్మాణ సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి నోటిఫికేషన్ జారీ

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విజయనగరం,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎం.ఎల్.ఎస్.సి. విభాగంలో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన రికార్డ్ అసిస్టెంట్ పోస్టుకు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మరియు చైర్మన్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, విజయనగరం తెలియజేసారు. పదవ తరగతి చదివి 18 నుండి 42 సంవత్సరాల వయస్సు కలిగిన దృష్టిలోపంగల మహిళా అభ్యర్థులు ఫిబ్రవరి 28వ తేదీ సాయంత్రం 5గంటలలోపు ధరఖాస్తులు అందజేయాలని తెలియజేసారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ కోడూరు లక్ష్మీనారాయణ

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** య జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా ఇ గాజువాక హై స్కూల్ రోడ్డులో పలు న్చార్జి కోడూరు లక్ష్మీనారాయణ గాజు విద్యాసంస్థల్లో ఉన్న అధ్యాపకులకు వాక అసెంబ్లీ కోఆర్డినేటర్ కర్రంరెడ్డి కరపత్రాలు అందజేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరసింగరావు ,మండల అధ్యక్షులు ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ కి తమ మొదటి గుంటూరు. శంకరరావు తదితరులు. ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయ కోరుతూ ప్రచారం నిర్వహించిన భారతీ కత్వంపై నమ్మకంతో ప్రతి ఒక్కరు ఉన్నారని ,ఉత్తరాంధ్ర అభివృద్ధి బిజెపితో మాత్రమే సాధ్యమని పట్టభద్రులందరూ ఆలోచించి బిజెపి అభ్యర్థి ఎమ్మెల్సీ పీవన్ మాధవ్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు .శుక్రవారం ప్రచారంలో భాగంగా పెదగంట్యాడ నెల్లిముక్కు ,ముసిలినాయుడుపాలెం ,విశ్వేశ్వరయ్య నగర్ ,బాసోజీ తోట ,కొత్త గాజువాక ,లో గల పలు పోలింగ్ బూతులలో ఉన్న ఓటర్లను కలిసి ప్రచారం చేశారు .కార్యక్రమంలో పెదగంట్యాడ మండల అధ్యక్షుడు కలాని.ముసలయ్య ,గొండేళ. గుర్రప్ప ,వెంకునాయుడు ,పట్నాయక్ ,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కట్ట పద్మ 65 వార్డు ప్రధాన కార్యదర్శి రంజక్ ఉపాధ్యక్షులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో సంగీత విభావరి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సాహిత్య సమలంకృతే శిక్షిక నిర్వహించిన సంగీత సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విజయ్ నిర్మాత్ సంస్థల అధినేత డా. ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషా విలువలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు కె. విశ్వనాథ్ అని, జాతీయ స్థాయి గుర్తింపు పొందిన గాయని వాణి జయరామ్ ల దూరం కావడం విచారకరన్నారు. స్మారక స్మారకార్థం సంగీత పీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళి అనుసంధాన కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సంగీత విభావరిలో రమేష్ పట్నాయక్, శ్రీవిద్య పాడిన అందెల రవమిది, శంబర జోగారావు, శైలజ పాడిన వ్రే పల్లెయ యద ఇల్లాలు, వెకె రాజు, కృతి పాడిన రాగాల పల్లకిలో రాజేంద్ర ప్రసాద్, కళ్యాణి పాడిన ఒక పూల బాణం, ఈటీవీ పాడుతా తీయగా విన్నర్ సాత్విక్ పాడిన ఈ గాలి ఈ నేలా, లక్ష్మీ శైలజ పాడిన విధి చేయ వింతలన్ని, పి ఎల్ నాయుడు, శైలజ పాడిన దొరకునా ఇటువంటి సేవ, కోసూరు రాజు శ్రీవిద్య పాడిన ఇన్ని రాజులయునికి, జోగారావు, దీప్తి పాడిన చందమామ రావే వంటి గీతాలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. కార్యక్రమంలో సైడ్ విద్యా సంస్థల అధినేత సైడ్ కృష్ణ ప్రసాద్, వైభవ్ జ్యుయలర్స్ అధినేత్రి గ్రంధి మల్లిక ప్రముఖ వ్యాపార వేత్త పున్నాడ శోభన ప్రకాష్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ వి. ఉమా మహేశ్వరరావు, పట్టాభి, పాసర్ల ప్రసాద్, కొణ తాల రాజు, ఎస్. ఫణి స్వామి, చెన్నా తిరుమలరావు, నన్ మూర్తి, ఎంవీ రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** శక్తి వంచన లేకుండా కృషి చేసి తీరితే పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో మీరు తప్పక అనుకున్న లక్ష్యాన్ని గల వి.ఎస్.ఎం వాసవీ జూనియర్ సాధించడం ద్వారా ఉన్నత జీవితం కళాశాల రెండవ ఏడాది విద్యార్థుల పొంద గలుగతారు అని తెలిపారు. మీరు వీడ్కోలు నమావేశం నకు కళాశాల ఏర్పరుచుకున్న జీవిత లక్ష్యం ముందు యాజమాన్యం ఆహ్వానం మేరకు ఏ ఒక్క సమస్యా కూడా పెద్దది కాదు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేఅలజంగి అని వాటన్నింటినీ ఎదుర్కొంటూ మీరు జోగారావు మాజీ ఎమ్మెల్యే శోభా అనుకున్న లక్ష్యం సాధించేవరకు హైమావతి పాల్గొనడం జరిగినది. ఈ విశ్రమించకుండా శ్రమిస్తే తప్పక కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి జీవితంలో ఉన్నతంగా నిలిచి ఎంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనాటి మందికి ఆదర్శంగా నిలవడమే కాకుండా మీ తల్లి దండ్రులు వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న మీ ఆశయాలను నెరవేర్చి వారికి విద్యార్థులు అంతా కూడా ఈ దశలోనే సమాజంలో ప్రతిష్టలను కలుగ చేసిన ఒక గొప్ప జీవిత ఆశయం వారిగా మిగులుతారు అని తెలుపుతూ ఏర్పరుచుకుని దానిని సాధించేందుకు వారిలో స్ఫూర్తిని నింపడం జరిగింది.మరో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శోభా హైమావతి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న మీరంతా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. తన జీవితమే ఒక గొప్ప ఉదాహరణ అని ఈను వెనుకబడిన ప్రాంతంలో పుట్టి ప్రయోజనంలోనే పెళ్లి అయినప్పటికీ తాని తప్పక చదివి ఉన్నత స్థితికి వేరుకోవాలనే లక్ష్యం ఏర్పరుచుకుని పీజీ వరకు చదివి, అనుకోకుండా రాజకీయ రంగంలోకి వచ్చి రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా ప్రజలకు సేవలు అందించడం జరిగింది అని కాబట్టి మీరు కూడా జీవితంలో లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కళాశాల అధినేత మణికుమార్, వైస్‌పీ సీనియర్ నాయకులు బాచి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ చాక చక్యంతో తప్పిన ముప్పు

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నుంచి పాయకరావుపేట వస్తున్న ఆర్టీసీ బస్సును ధర్మవరం హైవే జంక్షన్ వద్ద ఆగి ఉండగా వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొన్న సంఘటనలో డ్రైవర్ ఎంతో చాకచక్యంగా తో వ్యవహరించారని ఎమ్మెల్యే బాబూరావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ధర్మవరంలో జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి నక్కపల్లి ఆసుపత్రిలో ఎమ్మెల్యే బాబూరావు స్థానిక విలేకరులతో మాట్లాడారు.అనకాపల్లికి చెందిన డ్రైవర్ ఈ.రమణ బస్సు హైవే పక్కన ఉన్న కాలువలో బోల్తా పడకుండా ఎంతో సంయమనం మనం పాటించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాడని అభినందించారు. అతనికి అవార్డు ఇచ్చేలా మాట్లాడుతానన్నారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మెల్యే బాబూరావు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ఇతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎమ్మెల్యే బాబురావు మాట్లాడారు.ఇక్కడ క్షతగాత్రులకు సీఐ నాయనాగారావు ఎప్పటి ప్రసాదరావు సేవలకు స్థానికులు అభినందనలు తెలిపారు.

## తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి విజయం కోసం సురేంద్ర ప్రచారం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజి రావు కి మద్దతుగా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర శుక్రవారం అనకాపల్లి న్యూ కాలనీ ప్రాంతంలో ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో ఓటు హక్కు ఉన్న ప్రైవేట్ టీచర్స్ అందరిని కలుసుకొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విద్యావంతుడు మంచి మనస్తత్వం కలవాడు, సామాన్యుడు వేపాడ చిరంజివి రావు గెలుపు కోసం ప్రస్తుతం. మీ మొదట ప్రాధాన్యత ఓటు ఒకటి పై వేసి అఖండ విజయం చేకార్చాలని కోరుడు.మొజార్టీతో గెలిపిస్తే భవిష్యత్తులో మండల సమావేశాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి, సిపిఎస్ సమస్యపై పోరాడుతని. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదలకు కృషి చేస్తాని,జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని సురేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి టి ఎల్ ఏ ఉమ్మడి విశాఖ జిల్లా అనకాపల్లిఅధ్యక్షులు సురేష్ చౌదరి, స్టేట్ సెక్రటరీ ఎస్ అనిల్ చౌదరి, వి సాయి లక్ష్మి, వై దేవి, జి శ్రీలత, జి నాగేశ్వరరావు, కె మల్లికార్జునరావు, టీ రవీంద్ర, వై ఇందిరా, ఎం అమ్మత, బి రూప, పి హరికృష్ణ, శే గౌవిక్ష్ణ, ఎస్ మాల్యాద్రి, మరియు పి టి ఎల్ ఎ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ కోడ్ పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్

**విజయనగరం:** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికకు సంబంధించి మోడల్ కోడ్ అమలును పర్యవేక్షించడానికి జిల్లాలో మండలానికో ఫ్లయింగ్ స్క్వాడ్ ను నియమించినట్లు జిల్లాఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సూర్య కుమారి ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి మండలం లో మోడల్ కోడ్ అమలును పర్యవేక్షించడానికి హెచ్.డి.టి ఆధ్వర్యం లో ఈ.ఓ.పి.ఆర్.డి , పోలీస్ కాన్స్ టేబుల్ , వీడియో గ్రాఫర్ తో కూడిన కమిటిలను నియమించినట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి మండలం లో ఈ.ఓ.పి.ఆర్.డి లు ఎన్నికల ఫ్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

ఈ బృందాలు అన్ని గ్రామాలను, వార్డ్ లలోను సందర్శించి క్షేత్ర స్థాయి సమావేశాలు నిర్వహించి మోడల్ కోడ్ అమలు పై తగు సూచనలను అందించాలన్నారు. ఫ్లెక్లి లు, బ్యానర్లు , బోఆర్డ్ , వాల్ పెయింటింగ్స్ , గోడలు పై రాతలను సంబంధిత పార్టీలు, భవన యజమానులు తొలగించాలని, లేని యెడల నోటీసు లు జరీ చేయాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ మోడల్ కోడ్ వెంటనే అమలులోకి వస్తుందని తెలిపారు.

# దేశంలో మరోసారి బర్డ్ ఫ్లూ విజృంభణ: చికెన్, గుడ్లు తినొచ్చా?

జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలోని లోహంచల్‌లో ఉన్న ప్రభుత్వ పౌల్ట్రీ ఫారంలోని కడక్‌నాథ్ కోళ్లలో బర్డ్ ఫ్లూ వ్యాపించింది. చాలా కేసులు నమోదయ్యాయని ఒక ప్రకటన విడుదల చేసింది. బర్డ్ ఫ్లూ కారణంగా కొన్నికోళ్లు కూడా చనిపోయాయని ఆ ప్రకటనలో తెలిపారు. దాంతో ఆ ప్రాంతంలో చికెన్, గుడ్లు అమ్మకాలను కూడా ప్రభుత్వం నిషేధించింది.

బర్డ్ ఫ్లూ కేసులు వెలుగులోకి వచ్చిన తర్వాత, పౌల్ట్రీ ఫారమ్ యొక్క ఒక కిలోమీటరు వ్యాసార్ధాన్ని ప్రభావిత జోన్‌గా మరియు 10 కిలోమీటర్ల వ్యాసార్ధాని నిఘా జోన్‌గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో చికెన్, బాతులు, గుడ్లు విక్రయాలను కూడా నిషేధించారు. అటువంటి పరిస్థితిలో, బర్డ్ ఫ్లూ అంటే ఏమిటో తెలుసుకోవడం ముఖ్యం? ఇది ఎంత ప్రమాదకరం? బర్డ్ ఫ్లూ మానవులకు ఎలా సోకుతుంది?ఈ సమయంలో గుడ్లు లేదా చికెన్ తినడం ఎంతవరకు సురక్షితం?

1. కడక్‌నాథ్ కోళ్లలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి జార?ండ్‌లోని బొకారో జిల్లాలోని ప్రభుత్వ పౌల్ట్రీ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ వ్యాపించింది. ఇది ఇప్పుడు కడక్‌నాథ్ కోళ్లలో వ్యాపించింది. - కడక్‌నాథ్ మాంసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని భావిస్తారు. ఇందులో చాలా ఐరన్ మరియు ప్రోటీన్లు ఉంటాయి. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇది పూర్తిగా నల్లగా ఉంటుంది, దాని మాంసం మరియు రక్తం కూడా నల్లగా ఉంటాయి. - బర్డ్ ఫ్లూ కారణంగా చాలా కడక్‌నాథ్ కోళ్లు కూడా చనిపోయాయని పరిపాలన తెలిపింది. కేసులు తెరపైకి రావడంలో రాష్ట్రాన్ని అప్రమత్తం చేసినట్లు ఆరోగ్య శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి అరుణ్ కుమార్ సింగ్ వార్తా సంస్థకు తెలిపారు.

2. బర్డ్ ఫ్లూ అంటే ఏమిటి? బర్డ్ ఫ్లూని ఏవియన్ ఇన్ఫ్లుఎంజా అని కూడా పిలుస్తారు, ఇది వైరల్ ఇన్ఫెక్షన్. ఇది పక్షుల నుండి పక్షులకు వ్యాపిస్తుంది మరియు చాలా పక్షులకు చనిపోతాయి. బర్డ్ ఫ్లూ సాధారణంగా అడవి పక్షుల ద్వారా పెంపుడు పక్షులకు వ్యాపిస్తుంది. ఈ వైరస్ పక్షుల ప్రేగులు లేదా శ్వాసకోశ వ్యవస్థపై దాడి చేసి వాటిని అనారోగ్యానికి గురిచేస్తుందని సిడిసి చెబుతోంది. చాలా సందర్భాలలో పక్షులు కూడా దీని వల్ల చనిపోతాయి. ఈ వైరస్ కూడా సాధారణ వైరస్ లాగే వ్యాపిస్తుంది. సోకిన పక్షి యొక్క లాలాజలం, ముక్కు నుండి వచ్చే ద్రవం లేదా మలం ద్వారా వైరస్ వ్యాప్తి చెందుతుందని సిడిసి చెబుతోంది. అటువంటి పరిస్థితిలో, మరొక పక్షి దానితో సంబంధంలోకి వచ్చినప్పుడు, దానికి కూడా సోకుతుంది.

3. ఈ వైరస్ మనుషులకు కూడా వ్యాపిస్తుందా? బర్డ్ ఫ్లూ లేదా ఏవియన్ ఫ్లూ అనేది ఒక రకమైన ఇన్ఫ్లుఎంజా వైరస్, ఇది మనుషులతో పాటు జంతువులకు కూడా సోకుతుంది. ఒక వ్యక్తి సోకిన పక్షితో ప్రత్యక్ష సంబంధంలోకి వచ్చినప్పుడు, బర్డ్ ఫ్లూ బారిన పడే ప్రమాదం కూడా పెరుగుతుంది. ఇప్పటివరకు మానవులు బర్డ్ ఫ్లూ బారిన పడిన సందర్భాలు చాలా తక్కువ. కానీ మనుషులు కూడా బర్డ్ ఫ్లూ బారిన పడవచ్చు. బర్డ్ ఫ్లూ యొక్క అత్యంత ప్రమాదకరమైన వైరస్ H5N1. హెచ్5ఎన్1 సోకినప్పుడే చాలా మంది మరణిస్తున్నారు.

4. ఈ వైరస్ మనుషుల్లో ఎలా వ్యాపిస్తుంది? వైరస్ గాలిలో ఉండే, అక్కడ శ్వాస తీసుకోవడం ద్వారా కూడా ఒక వ్యక్తి బర్డ్ ఫ్లూ బారిన పడవచ్చు. ఇది కాకుండా, వైరస్ కళ్ళ, ముక్కు లేదా నోటి ద్వారా కూడా శరీరంలోకి ప్రవేశిస్తుంది. అంతే కాదు, ఒక వ్యక్తి సోకిన ప్రదేశాన్ని తాకినట్లయితే, వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం కూడా పెరుగుతుంది. డబ్ల్యూహెచ్ఓ ప్రకారం, 1997లో తొలిసారిగా ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ (హెచ్5ఎన్1) సోకిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం హాంకాంగ్‌లో చోటుచేసుకుంది. 2003 నుండి, మానవులు బర్డ్ ఫ్లూ బారిన పడిన కేసులు ఆసియా, యూరప్ మరియు ఆఫ్రికాలో కూడా నివేదించబడ్డాయి.

5. బర్డ్ ఫ్లూ లక్షణాలు ఏమిటి? ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినట్లయితే, అతనిలో తేలికపాటి నుండి తీవ్రమైన లక్షణాలు కూడా కనిపిస్తాయి. తేలికపాటి లక్షణాలు అతిసారం, ముక్కు కారటం, వాంతులు. వ్యాధి సోకిన వ్యక్తులు జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారటం, కండరాలు లేదా శరీర నొప్పులు, తలనొప్పి, అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగి ఉండవచ్చు. అదే సమయంలో, అధిక జ్వరం లేదా న్యుమోనియా కూడా తీవ్రమైన లక్షణాలలో సంభవించవచ్చు, దీని కారణంగా రోగి ఆసుపత్రిలో చేరవలసి ఉంటుంది. చాలా సందర్భాలలో మరణం కూడా సంభవించవచ్చు.

6. ఇది వ్యక్తి నుండి మరో వ్యక్తికి వ్యాపిస్తుందా? ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినట్లయితే, మరొక వ్యక్తి దాని ద్వారా సోకడం చాలా అరుదు. ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినప్పటికీ, అతను దాని ఇన్ఫెక్షన్‌ను ఎక్కువగా వ్యాప్తి చేయలేడు, అంటే ఎక్కువ మందికి సోకలేదు. అయితే, బర్డ్ ఫ్లూ వైరస్ వేగంగా పరివర్తన చెందుతుంది, కాబట్టి ఇది ప్రజలలో సులభంగా వ్యాప్తి చెందే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది.

7. చికెన్ మరియు గుడ్లు తినడం ద్వారా బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందుతుందా? ఏదైనా ప్రదేశంలో బర్డ్ ఫ్లూ వ్యాపిస్తే, దాని పరిసర ప్రాంతాల్లో మాంసం మరియు గుడ్ల అమ్మకం నిషేధించబడింది. బొకారోలో కూడా అదే జరిగింది. అక్కడ చికెన్, గుడ్ల విక్రయాలపై నిషేధం విధించారు. ఇలాంటి సమయంలో చికెన్, గుడ్లు తినకుండా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మాంసాహారం మరియు గుడ్లు సరిగ్గా ఉడికించి, బాగా ఉడికించి తినడం సురక్షితం అని ప్రపంచ జంతువుల ఆరోగ్య సంస్థ మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండూ స్పష్టం చేశాయి. అయితే చికెన్‌ను ఉడికి కడిగి, బాగా ఉడికించి తింటే బర్డ్ ఫ్లూ వ్యాపించదని అనడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో తెలిపింది.

8. ఎవరికి ఎక్కువ ప్రమాదం? కోడిని పెంచే వారు, పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేసేవారు లేదా స్టాటర్ హౌస్ చుట్టూ నివసించే వ్యక్తులు బర్డ్ ఫ్లూ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.లేదా కోడి మాంసం లేదా పక్షుల మాంసాన్ని విక్రయించే వ్యక్తులు బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందే అవకాశం ఉంది.

9. చికిత్స ఏమిటి? ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినట్లయితే, దానిని యాంటీవైరల్ మందులతో నయం చేయవచ్చు. సోకిన వ్యక్తికి కనీసం ఐదు రోజులు చికిత్స అందించాలి. అతని పరిస్థితిలో ఎటువంటి మెరుగుదల లేకుంటే, చికిత్సను మరింత పొడిగించవచ్చు.

10. బ్లడ్ ఫ్లూ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? చిన్న చిన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని బర్డ్ ఫ్లూ బారిన పడకుండా చూసుకోవచ్చు. వైరస్ ను నివారించడానికి, తరచుగా చేతులు కడుక్కోవాలి, దగ్గినప్పుడు లేదా తుమ్మేటప్పుడు ముక్కు మరియు నోటిని కప్పుకోవాలి. జబ్బుపడిన తర్వాత లేదా లక్షణాలు కనిపించిన తర్వాత ఒంటరిగా ఉండాలి లేదా అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని సంప్రదించకుండా ఉండాలి మరియు కళ్ళు, ముక్కు లేదా నోటిని పదేపదే తాకకుండా ఉండాలి.

# ఈ సమస్య ఉంటే శరీరమంతా మత్తుగా ఉంటుందట

మద్యపానం తీసుకోకుండా, మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండానే బాడీ మొత్తం ఊగినట్లుగా ఉండడం గురించి ఎప్పుడైనా విన్నారా..ఈ వింత వ్యాధి కొంతమంది జీవితాలను ఇబ్బందుల్లోకి నెడుతుంది. ఈ కండిషన్ ఉన్నవారు.. ఆల్కహాల్ తీసుకోకుండానే మత్తులో తూగుతున్నారు. దీనికి కారణాలు ఏంటో కనుక్కునే ప్రయత్నం చేస్తున్నారు నిపుణులు. అయితే, ఇప్పటికే ఈ సమస్య వచ్చి చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. వీరు ఒక్క చుక్క కూడా మందు తీసుకోకుండా మత్తుగా కనిపించే లక్షణాలు ఉంటాయి.

**కారణాలేంటి..** ఈ వ్యాధి వచ్చిన వారికి గట్‌లో ఈస్ట్ ఎక్కువగా ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్స్‌ని పులియబెట్టడం వల్ల ఇది వస్తుంది. దీనిని గుర్తించడం చాలా కష్టం. అందుకే ఎప్పటికప్పుడు తగిన విధంగా ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి. ఏమైనా సమస్యలు ఉన్నాయా అనేదాన్ని చెక్ చేసుకోవాలి.

**లక్షణాలు..** ఈ సమస్య ఉన్నవారు ఒక్క మద్యం చుక్క తీసుకోకపోయినా సరిగ్గా నిలబడలేరు. ఏవేవో మాట్లాడతారు. చివరికి గాఢ నిద్రలోకి జారుకుంటారు. వారికి తానేవళ్ళ లక్షణాలన్నీ కనిపిస్తాయి.

మత్తు ఎక్కడంలో పాటు కడుపు నొప్పి, కడుపు ఉబ్బరం, అలసట కూడా ఉంటుంది. ఆరు, ఏడు గంటల తర్వాత తిరిగి మామూలుగానే ఉంటారు. అనలేమీ జరగనట్టుగా, హ్యాంగోవర్‌లా ఉంటుంది.

**ఎందుకొస్తుంది..** ఇది నిజమైన ఆరోగ్య సమస్య అని, అంతర్గతంగా ఫెర్మెంటేషన్ జరిగితే రక్తంలో ఆల్కహాల్ స్థాయిలు గణనీయంగా పెరుగుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. సాధారణంగా అందరికీ కడుపులో కొద్దిగా ఆల్కహాల్ ఉంటుంది. ఇది పెరగడం వల్లే ఈ సమస్య వస్తుందని చెబుతున్నారు.

**ట్రీట్‌మెంట్..** ఈ సమస్యతో బాధపడేవారికి ట్రీట్‌మెంట్‌తో మామూలుగా చేయొచ్చు. సరైన విధంగా ట్రీట్‌మెంట్ విధానంతో దీనిని గుర్తించి ట్రీట్‌మెంట్ చేయాలి. దీనికి ట్రీట్‌మెంట్ చేసేందుకు ఫుడ్ హ్యాబిట్స్ చేంజ్ అవ్వడంలో పాటు, మెడిసిన్, ప్రొబయోటిక్స్ ఉన్న విధానం అవసరం.

**తీసుకోవల్సిన జాగ్రత్తలు..** ఒత్తిడిని తగ్గించుకోవడం, వర్కౌట్ చేయడం, లైఫ్‌స్టైల్ చేంజెస్ వల్ల సమస్య నుంచి ఉపశమనంగా ఉంటుంది. కాబట్టి ఒత్తిడి తగ్గించి మంచి ఆహారం తీసుకుంటూ సరైన విధంగా వర్కౌట్ చేసి సమస్యని దూరం పెట్టొచ్చు.

# ఈ జబ్బులు ఉన్నవారు పొరపాటున కూడా ఈ పండు తినకండి.. తింటే అంతే..!



చూడటానికి జామ కాయలా కనిపించే మన పండును తెలుగులో బేరీ ఫ్రూట్ అంటారు. ఇది తినడానికి ఎంతో రుచికరంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో ఫైబర్, విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అయితే ఈ ఫ్రూట్ తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అన్నే నష్టాలు కూడా ఉన్నాయి.

**ఇలాంటి వారు పియర్స్ తినకండి..**

1. పియర్ ఆజీర్ణ సమస్యతో బాధపడుతుంటే ఈ బేరీ పండును తినకుండా ఉండటం మంచిది. ఎందుకంటే దీనిని తిన్న తర్వాత మీ జీర్ణక్రియలో సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఈ ఫ్రూట్ ను మార్నింగ్, నైట్ తినవద్దు. ఒక వేళ దానిని తీసుకున్నట్లయితే మీరు గ్యాస్ని, తిమ్మిరి, అతిసారం వంటి వ్యాధుల బారిన పడతారు.

2. పియర్ తినడం వల్ల మన శరీరం కూల్ అవుతుంది. అందుకే జలుబు, దగ్గు ఉన్నవారు వీటికి దూరంగా ఉంటే మంచిది.

3. ఈ పండులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి, ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. ఒకవేళ మీరు ఈ పండును ఎక్కువగా తీసుకున్నట్లయితే మీరు వైట్ పెరిగే అవకాశం ఉంది.

4. హై బీపీ ఉన్నవారు ఈ పియర్ పండును తక్కువ మొత్తంలో తీసుకోవాలి. మీరు దీనిని అధికంగా తీసుకున్నట్లయితే లాభం కంటే ఎక్కువగా నష్టమే ఉంటుంది. అంతేకాకుండా మూర్ఛ, మైకం మరియు శ్వాస సమస్యల బారిన పడే అవకాశం ఉంది.

# తరచుగా ఆవలింతలు వస్తున్నాయా..? మర్చిపోయి కూడా ఉపేక్షించకండి

ఆవలింత ఎక్కువగా నిద్ర లేకపోవడం, అలసట వల్ల వస్తుంది. అయితే ఆవలింతలు ఎక్కువగా ఉంటే, అది అనేక వ్యాధులకు సంకేతం. ఒక వ్యక్తి సాధారణంగా రోజుకు 5 నుండి 19 సార్లు ఆవలించవచ్చు. కానీ అంతకు మించి ఆవలిస్తే మీరు ఏదో ఒక వ్యాధితో బాధపడుతున్నారని అర్థం. అవును, దానిని విస్మరించడం ప్రమాదాన్ని పెంచుతుంది. దీని గురించి వైద్య పరిశోధనలు ఏమి చెబుతున్నాయో తెలిస్తే షాక్ అవుతారు.

మధుమేహం సంకేతం.. పగలు, రాత్రితో సహా 24 గంటలలో పదేపదే ఆవలిస్తే, అది మధుమేహం ప్రారంభ సంకేతం కావచ్చు. ఇది హైపోగ్లైసీమియా మధుమేహం హెచ్చరిక సంకేతం. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గినప్పుడు తరచుగా ఆవలింత వస్తుంది.

స్లీప్ అప్నియా.. స్లీప్ అప్నియాతో, నిద్ర అసంపూర్ణంగా ఉంటుంది. దీని కారణంగా రాత్రిపూట నిద్ర సరిగా పట్టదు. మరుసటి రోజు కళ్లలో అలసట, నిద్రలేమి కనిపిస్తాయి. ఇది జరిగినప్పుడు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఈ వ్యాధి కారణంగా రాత్రిపూట నిద్రపోతున్నప్పుడు శ్వాస తీసుకోవడంలో సమస్య ఉంటుంది. దీని కారణంగా తరచూ నిద్ర చెదిరిపోతుంది. చాలా మంది ఈ సమస్యను అర్థం చేసుకోలేక రోగాల బారిన పడుతున్నారు.

నిద్ర లేకపోవడం కొన్నిసార్లు నిద్ర లేకపోవడం వల్ల రోజంతా ఆవలిస్తూ ఉంటారు. నిద్ర లేకపోవడం వల్ల పగటిపూట చాలాసార్లు ఆవలింత వస్తుంది. ఇది పగటిపూట నిద్రపోవడం, సోమరితనం కలిగిస్తుంది.

నార్కోలెప్సీ.. నిద్రకు సంబంధించిన సమస్యను నార్కోలెప్సీ అంటారు. ఎవరైనా ఈ వ్యాధిని కలిగి ఉంటే, వ్యక్తి ఎక్కడ, ఎప్పుడు కావాలంటే అప్పుడు వెంటనే నిద్రపోతాడు. దీనివల్ల రోజంతా ఆవులిస్తూనే ఉంటాడు.

నిద్రలేమి.. ఇది మరొక నిద్ర రుగ్మత. ఈ వ్యాధి బారిన పడిన వ్యక్తి సరిగ్గా నిద్రపోడు. నిద్రపోతున్నప్పుడు పదేపదే కళ్ళు తెరుస్తాడు. దీని కారణంగా అతను నిద్రలేమికి గురవుతాడు. రోజంతా ఆవలిస్తూనే ఉంటాడు. ఈ సమస్య ఒత్తిడికి కూడా దారి తీస్తుంది.

గుండె జబ్బులు.. తరచుగా ఆవలించడం కూడా గుండె జబ్బు లక్షణం కావచ్చు. గుండె నాడి మెదడు నుండి కడుపులోకి వెళుతుంది. తరచుగా ఆవలింతతో, ఈ నాడి గుండె జబ్బులు, గుండె రక్తస్రావం సూచిస్తుంది.

# ఈ వేసవిలో మలబద్ధక సమస్యను ఇలా సింపుల్ గా నివారించవచ్చు

మలబద్ధకం అనేది చాలా మంది ప్రజలు ఎదుర్కొనే అత్యంత సాధారణ పొట్టకు సంబంధించిన సమస్యలలో ఒకటి. ఇది క్రమరహిత ప్రేగు కదలికల వల్ల వస్తుంది, కడుపులో బిర్ర సమస్యలను ప్రేరేపిస్తుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, మీరు పొయే మలం గట్టిగా మరియు కష్టంగా మారుతుంది. మలబద్ధకం యొక్క అత్యంత సాధారణ లక్షణాలు తక్కువ ప్రేగు కదలికలు, మలం వెళ్ళడంలో ఇబ్బంది, పొత్తికడుపు ఉబ్బరం మరియు కడుపు నొప్పి.

ఇటువంటి మలబద్ధకాన్ని కొన్ని సాధారణ గృహ చిట్కాలతో సమర్థవంతంగా నివారించవచ్చు. అది కూడా వేసవిలో చాలా మందికి మలబద్ధకం వస్తుంది. మలబద్ధకం చాలా అసౌకర్యంగా మరియు ఇబ్బందికరంగా ఉంటుంది. గట్టిపడిన మలాన్ని వదులు చేయడంలో పానీయాలు బాగా సహాయపడతాయి. ప్రేగు పనితీరును మెరుగుపరిచే మరియు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే కొన్ని పానీయాలు క్రింద ఇవ్వబడ్డాయి. వేసవిలో ఈ పానీయాలు తీసుకోవడం వల్ల మలబద్ధకాన్ని నివారించవచ్చు.

అల్పాల్లకు ఆరోగ్య పానీయాలు మీరు మీ మలబద్ధకం సమస్యను పానీయాలతో చికిత్స చేయాలని నిర్ణయించుకున్నట్లయితే, చిన్న మొత్తంలో పానీయం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుందని గుర్తుంచుకోండి. ఉత్తమ ఫలితాల కోసం, పెద్దలు కనీసం రోజుకు ఒకసారి సగం నుండి ఒక పింట్ వరకు త్రాగాలి. చాలా మంది నిపుణులు దీనిని ముఖ్యంగా ఉదయం త్రాగాలని సిఫార్సు చేస్తున్నారు. మీరు మంచి ప్రేగు ఆరోగ్యాన్ని కలిగి ఉండాలంటే ప్రతిరోజూ కనీసం 7-8 గ్లాసుల ఏదైనా ప్రయోజనకరమైన పానీయం తాగాలని లక్ష్యంగా పెట్టుకోండి. గ్యాస్ట్రిటిస్‌ను మెరుగుపరిచే కొన్ని ఆరోగ్యకరమైన పానీయాలు క్రింద ఉన్నాయి.

పుచ్చకాయ రసం పుచ్చకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది వేసవిలో తినడానికి చల్లని పండు కూడా. ఈ పండు అలాగే తిన్నా జ్యూస్ రూపంలో తీసుకున్నా శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది, జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది మరియు కడుపు నొప్పిని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా పుచ్చకాయతో జ్యూస్ తయారు చేసి తాగితే చాలా సేపు పొట్ట నిండుగా ఉండడంతో పాటు జీవక్రియకు కూడా మేలు చేస్తుంది. అలాగే పొట్టను చల్లగా ఉంచుతుంది.

దోసకాయ రసం పుచ్చకాయలాగే దోసకాయలో కూడా నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నయం చేయడంలో కూడా సహాయపడుతుంది. ఈ కూరగాయలో కేలరీలు తక్కువగా ఉన్నందున, ఇది కడుపులో సున్నితంగా ఉంటుంది మరియు సహజ భేదిమందు కూడా. దోసకాయ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది మరియు మలాన్ని నిలకడగా ఉంచుతుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు చికిత్స చేస్తుంది. దోసకాయ రసం చర్మానికి కూడా మేలు చేస్తుందని నమ్ముతారు.

బీట్‌రూట్ మరియు బచ్చలికూర రసం ఆల్కాహాలలో బీట్‌రూట్ జ్యూస్ తాగడం చాలా మంచిది. ఇది ఆకలిని అరికడుతుంది, కడుపు నింపుతుంది మరియు పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. మరియు ఇది చక్కెర మరియు కేలరీలు లేనిది, శరీరానికి ఇంధనం నింపుతుంది మరియు శరీరానికి సహజంగా శక్తిని అందిస్తుంది. బీట్‌రూట్‌లో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి మరియు విటమిన్ ఇ మరియు ఐరన్, మాంగనీస్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, సిలికాన్ మరియు సోడియం వంటి ఖనిజాలు ఉన్నాయి. అలాగే, బీట్‌రూట్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది మరియు మలబద్ధకంతో సహా అనేక జీర్ణ సమస్యలను నివారిస్తుంది. పాలకూరలో ఫొలిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది మరియు జీర్ణక్రియకు చాలా మంచిది.

నిమ్మ మరియు అల్లం రసం అల్లం మలబద్ధకం కోసం ఉత్తమ ఇంటి నివారణగా నమ్ముతారు. అల్లం శరీరంలో వేడిని పెంచే గుణం కలిగి ఉండటం వల్ల జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. అల్లం కడుపు నొప్పిని ప్రోత్సహించే తేలికపాటి భేదిమందు ప్రభావాలను కలిగి ఉంటుంది. మరోవైపు, ద్రాక్షపండు మలబద్ధకం కోసం ఒక అద్భుతమైన ఆయుర్వేద నివారణ. నిమ్మరసంలో చింతపండు నీరు, బెల్లం కలిపి సేవిస్తే మలబద్ధకం తక్షణమే ఉపశమనం పొందుతుంది.

మునుపటి పైన పేర్కొన్నవన్నీ మలబద్ధకంతో పోరాడటానికి, అజీర్తిని నియంత్రించడంలో సహాయపడే కొన్ని ఆరోగ్యకరమైన రసాలు. సాధారణంగా రసాలను ఇంట్లోనే తయారుచేయడం సులభం. జ్యూస్‌లు తాగడం ద్వారా మలబద్ధకం నుండి సులభంగా ఉపశమనం పొందవచ్చు. సార్బిటాల్ కలిగి ఉన్న ఎండిన ప్రూనే, ఆపిల్ మరియు పియర్ రసాలు మరింత ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి రోజు జ్యూస్‌లు తాగండి మరియు మలబద్ధకం సమస్య నుండి బయటపడండి.

# ఆ ఒక్క మసాలా ఉంటే చాలు, ప్రమాదకర కొలెస్టాల్ సమస్యకు చెక్

చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనేది ఆరోగ్యానికి తీవ్ర హాని కల్గించే పరిణామం. ఒక్క కొలెస్ట్రాల్ సమస్య వివిధ రకాల అనారోగ్య సమస్యలతో పాటు ప్రాణాంతక వ్యాధులకు కూడా దారి తీస్తుంది. అధిక కొలెస్ట్రాల్ ప్రమాదర వ్యాధులకు నియంత్రణ చెప్పవచ్చు.

శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి అధికంగా ఉంటే..బ్లడ్ ప్రెషర్, స్ట్రోక్, హార్ట్ ఎటాక్, డయాబెటిస్, కరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రివుల్ వెస్సెల్ డిసీజ్ వంటి ప్రమాదకర వ్యాధులకు నిలయంగా ఉంటుంది. శరీరంలోని అవయవాలపై కూడా కొలెస్ట్రాల్ తీవ్ర ప్రభావం చూపిస్తుంది. కొలెస్ట్రాల్ ఎంత ప్రమాదకరమైందైన..కొన్ని హోమ్ రెమిడీస్ సహాయంతో ఈ సమస్యను చాలా సులభంగా పరిష్కరించవచ్చు. తద్వారా కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించవచ్చు. ప్రతి వంటింట్లో తప్పకుండా లభించే అల్లం సహాయంతో కొలెస్ట్రాల్ సమస్యను చాలా సులభంగా తగ్గించవచ్చంటున్నారు ప్రముఖ న్యూట్రిషన్లు. ఎందుకంటే అల్లంలో బ్రై గ్లిసరాయిడ్స్, లిపో ప్రొటీన్ తగ్గించే కారకాలుంటాయి

కొలెస్ట్రాల్ తగ్గించడంలో అల్లం కీలకం

**పచ్చి అల్లంతో..** అల్లం నేరుగా తినడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. ఎక్కువగా ఆయిలీ ఫుడ్ తీసుకునే అలవాటుంటే..దాంతోపాటు రోజూ పచ్చి అల్లం కొద్దిగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. లేదా రోజూ పరగడుపున కొద్దిగా పచ్చి అల్లం తింటుంటే ఏ విధమైన సమస్య రాదు. ఇలా చేయడం వల్ల కొలెస్ట్రాల్ ముప్పు తగ్గిపోతుంది.

అల్లం పౌడర్ తయారు చేసేందుకు అల్లంను కొద్దిరోజులు ఎండలో ఆరబెట్టాలి. బాగా ఎండిన అల్లాన్ని మిక్సీలో పౌడర్‌గా చేసుకోవాలి. రోజూ ఉదయం పరగడుపున ఈ పౌడర్ గోరు వెచ్చని నీళ్లలో కలుపుకుని తాగాలి. దీనివల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ముప్పు తగ్గిపోతుంది.

అల్లం నీరు చెడు కొలెస్ట్రాల్ తగ్గించేందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. దీనికోసం ఒక గ్లాసు నీళ్లలో ఒక ఇంచ్ అల్లం ముక్కను దాదాపు 15 నిమిషాలు వేసి ఉడికించాలి. ఆ తరువాత వడకాటి తాగాలి. దీనివల్ల అల్లం రసం శరీరంలో అన్ని భాగాలకు ప్రసరిస్తుంది.

**అల్లం, నిమ్మ టీ:** పాలు, తేయాకు, పంచదార టీ గురించి అందరికీ తెలిసిందే. ఇష్టంగా తీసుకుంటుంటారు. ఈసారి నిమ్మ అల్లం టీ తాగి చూడండి. ప్రత్యేకించి ఆయిల్, మసాలా పదార్థాలు ఎక్కువగా తీసుకుంటున్నప్పుడు తప్పకుండా తీసుకోవాలి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిని ఇది తగ్గిస్తుంది.

# ముందస్తు చర్యలతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

**విజయనగరం:** ముందస్తు చర్యల ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఆ దిశగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే చోట్ల హెచ్చరిక బోర్డులు పెట్టాలని, మలుపులు, కూడళ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఐరాడ్ సైట్‌లో నమోదు చేయాలని చెప్పారు. ప్రమాదాలు జరిగిన వెంటనే సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది స్పందించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం జరిగిన రహదారి భద్రత కమిటీ సమావేశంలో జేసీ పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

కార్యక్రమంలో భాగంగా గతంలో చర్చించిన అంశాలు.. తీసుకున్న చర్యల గురించి జేసీ అన్ని విభాగాల అధికారులను ఆరా తీశారు. ఇప్పటికీ కొన్ని చోట్ల చర్యలు తీసుకోని పంచాయతీ రాజ్ విభాగ అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన చర్యలు చేపట్టి నివేదిక అందజేయాలని ఆదేశించారు. పలు అంశాల ప్రస్తావనలో భాగంగా విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద గందరగోళంగా ఉంటుందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి తగిన చర్యలు తీసుకోవాని మున్సిపాలిటీ అధికారులకు సూచించారు.

గుంకలాం పరిధిలో శాటిలైట్ బస్టాండ్ కోసం స్థలం కేటాయించాలని ప్రజా రవాణా అధికారి కోరగా ఆర్డీవోకు లేఖ రాయాలని జేసీ సూచించారు. ఐనాడ జంక్షన్ వద్ద ఓ ప్రయివేటు కళాశాలకు చెందిన బస్ స్టాప్ రోడ్డుకు దగ్గరగా ఉందని, ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు పేర్కొనగా దాన్ని తొలగించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ర.భ. అధికారులను జేసీ ఆదేశించారు. కొత్తవలస వద్ద ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు సూచించారు. ప్రమాదాల నివారణ, రోడ్ల మరమ్మతుల విషయంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు.

**కలెక్టరేట్ పరిసరాలలో దుకాణాలు తరలించాలి**

కలెక్టరేట్ కు సమీపంలో ఎస్. కోట రోడ్డులో చాలా దుకాణాల నిర్వాణ, రోడ్డ మరమ్మతుల విషయంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. దుకాణాల వాళ్లు కలెక్టరేట్ పరిసరాలలో చెత్త కూడా వేస్తున్నారని పారిశుద్ధ్య విభాగం వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ వి. సుందర్, ట్రాఫిక్ డీఎస్పీ మోహన్ రావు, డీఎం %d% హెచ్‌వో రమణ కుమారి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ, ర.భ. శాఖ ఎస్.ఈ, ఈఈ, మున్సిపల్ శాఖ, వైద్యారోగ్య శాఖ, పోలీసు శాఖ అధికారులు, ఐరాడ్ విభాగ జిల్లా మేనేజర్ శ్రీధర్, ఎంవీఐ దుర్గాప్రసాద్, జాతీయ రహదారి విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి నగరానికి 893 ఏళ్ల చరిత్ర ఘనంగా ఉత్సవాలు

తిరుపతి నగరం భారతదేశంలోనే కాదు... ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రాలుగా విలసిల్లుతున్న నగరాల్లో ముఖ్యమైనదిగా గుర్తింపు పొందింది. తిరుమల సందర్శనకు వచ్చే భక్తులు తిరుపతి, దాని పరిసరాల్లో వివిధ ఆలయాలను సందర్శిస్తుంటారు.

తిరుపతి నగరానికి అత్యంత సుదీర్ఘమైన చరిత్ర ఉంది. విశిష్టాద్వైత సిద్ధాంతకర్త రామానుజాచార్యుల వారు 893 ఏళ్ల కిందట తిరుపతి నగరానికి శంకుస్థాపన చేశారు.

ఈ నేపథ్యంలో, స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి నగర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గోవిందరాజస్వామి ఆలయం నుంచి భజనలు, కోలాటాలతో, కళాకారుల ప్రదర్శనలతో వైభవంగా యాత్ర చేపట్టారు.

ఈ సందర్భంగా భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. "సాక్షాత్తు శ్రీ రామానుజాచార్యుల వారి చేతుల మీదుగా 1130వ సంవత్సరం ఫిబ్రవరి 24న తిరుపతి నగరం ఆవిర్భవించింది. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చక వ్యవస్థను స్థిరీకరించి, శకపోయతి అనే వ్యవస్థను ఏర్పాటు చేశారు.

తిరుమల స్వామివారి సన్నిధిలో సేవలందించే అర్చకుల నివాసం తిరుపతిలో ఉండాలన్న సదాశయంతో నాడు శ్రీమహావిష్ణువు ప్రతిరూపమైన గోవిందరాజస్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి చేశారు. దాంతోపాటు, ఈ నగరానికి శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వరస్వామి అంశగా భావించే రామానుజాచార్యుల వారి చేతుల మీదుగా ఈ తిరుపతి నగరం ఏర్పడింది. ఇవాళ భగవత్సంకల్పంతో తిరుపతి వాసులం అందరం ఈ వేడుకలు జరుపుకుంటున్నాం" అని కరుణాకర్ రెడ్డి వివరించారు.

# గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పరిష్కరించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం గ్రీన్ అంబాసిడర్లకు 12 నెలల బకాయి జీతాలు చెల్లించాలి. గుర్తింపు కార్డులు యూనిఫామ్ రిక్షా మరమ్మతులు చేయించాలని గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పరిష్కారం చేయాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద కి తన ఛాంబర్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో సిబటియు రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బారావు అమ్మ సిబటియు కోశాధికారి గొర్లవెంకటరమణ సిబటి పట్టణ నాయకులు సూరిబాబు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాము. సిబటియు ఉప అధ్యక్షులు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటు చంద్రబాబుకు గిఫ్టుగా ఇస్తాం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటును గెలిచి చంద్రబాబు నాయుడుకు గిఫ్టుగా ఇస్తాం అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ప్రతీ 5మంది పట్టభద్రుల ఓటర్లకు టీడీపీ శ్రేణులతో కమిటీ చేస్తున్నామని అన్నారు.టీడీపీ శ్రేణులు ప్రతి ఓటరును కనీసం మూడు సార్లు కలిసి ఓటును టీడీపీ అభ్యర్థి తరపున అభ్యర్థించాలని కోరారు. తాళ్ళపాలెం మేజర్ పంచాయతీలోమండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి అధ్యక్షతన జరిగిన కళింగోట మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి డా పేపకి చిరంజీవి రావు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యావంతులను చట్ట సభలలోకి పంపితే ఉద్యోగస్తుల, నిరుద్యోగ యువత సమస్యలపై పోరాడుతారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగస్తుల ను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా రైతు ప్రధానకార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి, కలగ సోమేశ్వర రావు, వేగి గోపీకృష్ణ, సిద్ది రెడ్డి సూర్యనారాయణ, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, మజ్జ నానిబాబు, నైనం శెట్టి రమణ రావు, ఎంపీటీసీ షేక్ దర్గా, వోమ్మి సత్యనారాయణ,కశింకోట మండలంలోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, క్లస్టర్, యూనిట్, భూత్ కమిటీ సభ్యులు, పార్టీ అన్ని అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నామినేషన్ కు చిల్లర తీసుకొచ్చి అధికారులకు చుక్కలు చూపించాడు

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలైంది. తెలంగాణలో పోలిస్తే.. ఏపీలో పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ ఖాళీల భర్తీ చేస్తూ కేంద్ర ఎన్నిక సంఘం నోటిషికేషన్ జారీ చేయటం తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివిధ విభాగాల ఖాళీల నేపథ్యంలో అధికార పార్టీతో పాటు ఇతర పార్టీల వారు.. ఇండిపెండెంట్లు బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో నామినేషన్ల జోరు మొదలైంది.

ఇదిలా ఉంటే తాజాగా విశాఖపట్నం కలెక్టరేట్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. తాజాగా ఎన్నికల్లో నామినేషన్ వేసేందుకు వచ్చారు శ్రీకాకుళం జల్లాకు చెందిన ఎన్. రాజశేఖర్.

పట్టభద్రుడైన అతడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేసేందుకు విశాఖ కలెక్టరేట్ కు వచ్చాడు. అతగాడు శ్రీముఖ లింగం దేవాలయ ప్రధాన అర్చకుడిగా పని చేస్తుంటాడు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు డిసైడ్ అయిన ఆయన.. నామినేషన్ వేసేందుకు విశాఖ కలెక్టరేట్కు వచ్చాడు.

నామినేషన్ డిపాజిట్ కట్టేందుకు రూపాయి.. రెండు.. ఐదు రూపాయిల నాణెల్ని తనతో పాటు పెద్ద మూట కట్టుకొచ్చాడు. ఆ చిల్లర మొత్తాన్ని చూసి పాక్ తిన్న సిబ్బంది.. తప్పనిసరి పరిస్థితుల్లో నాణెల్ని కుప్పగా పోసి లెక్కించటం మొదలుపెట్టారు.

మొత్తం నలుగురు సిబ్బందితో కలిసి చిల్లర మొత్తాన్ని లెక్కించటం మొదలుపెట్టారు. నాలుగు గంటల పాటు చిల్లర మొత్తాన్ని లెక్కించిన తర్వాత తీసుకొచ్చిన మొత్తం రూ.6 వేలుగా తేల్చారు. నామినేషన్ డిపాజిట్ కింద కట్టాల్సిన రూ10వేలకు రూ.6 వేలు ఉండటంతో మిగిలిన రూ.4 వేలు చెల్లించారు.

దీంతో ఆయన నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేసరికి కింద మీద పడిన పరిస్థితి. ఇలాంటి నామినేషన్లు ఒకట్రెండు వస్తే చాలు.. తమ పని అయిపొయినట్లే అంటూ వాపోవటం గమనార్హం.

# గిరిజన గృహాలను ప్రభుత్వమే నిర్మించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఉన్న నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం ఇల్లును మంజూరు చేసినప్పటికీ వారు కట్టుకునెందుకు ఆర్థిక స్థోమత లేక కట్టుకోలేకపోయున్నారని వారందరికి పట్టణ ప్రాంతం వలే ప్రభుత్వమే ఇల్లుని నిర్మించి ఇవ్వాలని, అలాగే ఇల్లు మంజూరు కాని వారిందరికి ఇల్లుని మంజూరు చేయాలని గిరిజన అభ్యుదయ సంఘం తరుఫున కోరడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు దుక్క సీతారాం, పల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# రాయపూర్ హైవే పనులను పరిశీలించిన కలెక్టర్

**విజయనగరం:** సబ్బవరం- రాయపూర్ మధ్య నిర్మాణంలో ఉన్న 130 సిడి కొత్త జాతీయ రహదారిని, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి శుక్రవారం పరిశీలించారు. హైవేకి సంబంధించిన అంశాలను ఎన్‌హెచ్‌ఐ ప్రాజెక్టు డైరెక్టర్ రోహిత్ కుమార్, కలెక్టరేట్ మ్యాపింగ్ ద్వారా వివరించారు. ఈ జాతీయ రహదారి జిల్లాలో సుమారు 75 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోందని చెప్పారు. పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని, నిర్ణీత కాలవ్యవధిలో నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. పనులు జరుగుతున్న తీరుపట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో ఎన్‌హెచ్‌ఐ అధికారులతోపాటు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు సినీ మూగ దర్శకుడు' నాగిరెడ్డి వర్ధంతి



బి నాగిరెడ్డి గా పేరు బడ్డ బొమ్మిరెడ్డి నాగిరెడ్డి ఓ ఎన్ టి ఆర్, ఓ ఏస్వీ ఆర్, ఓ పద్మనాభం, ఓ సూర్యకాంతం ని...మహోన్నత నటులుగా తీర్చిదిద్ది మాయాబజార్, పాతాళ భైరవి, గుండమ్మ కథ వంటి ఉత్తమ కళా ఖండాలు నిర్మించి... తెలుగు చలన చిత్ర పరిశ్రమను నడిపించి...తెలుగు వెండి తెరను తనదైన శైలిలో నునుపవ్వం చేసిన దర్శకులు వీరు. వీరు 1912 డిసెంబర్ 2 న కడప లో జన్మించారు. విద్యార్థిగా పురాణ కథలు వీరి జీవితాన్ని ప్రభావితం చేశాయి. చెన్నైలో విద్యను ఆపేసి కుటుంబం వ్యాపారం చేపట్టారు.అది యుద్ధకాలంలో దెబ్బతిన్నది. ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభించారు. వీరికి చక్రపాణి తో స్నేహం కుదిరి 'చందమామ' పత్రిక ప్రారంభించారు. 'విజయా' చిత్ర సంస్థ ప్రారంభించి సినిమా నిర్మాణ రంగంలోకి దిగారు. ఎలాంటి కథనైనా తన సృజనాత్మక శైలితో సినిరియో రాసుకునేవారు. 1954 లో మొదట 'చంద్రహారం' సినిమా ప్రారంభించారు. ఆ తరువాత తీసిన మిస్సమ్మ, మాయాబజార్, అప్పు చేసి పప్పు కూడు, గుండమ్మకథ మొదలగు చిత్రాలు విజయా వారి కీర్తి ప్రతిష్టలని పెంచాయి. మరెన్నో సినిమాలు తీసిన వీరికి మిత్రుడు చక్రపాణి మరణం తర్వాత చిత్ర సీమ పై ఆసక్తి తగ్గింది. వీరికి 1987లో భారత ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు నిచ్చి సత్కరించింది. ఎన్నో పదవులు, అవార్డ్ లు పొందిన బి ఎన్ రెడ్డి కి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది. ఈయన ఫిబ్రవరి 25 న కన్నుమూశారు.

**డా. జె.వి.ప్రమోద్ కుమార్**
**సైదిమెట్ట. 9490833108.**

# ఎమ్మెల్సీ ఎన్నికలో వైసీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గ పరిధిలో గల మొత్తం 9 పోలింగ్ కేంద్రాల పరిధిలో 90 మంది పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ అభ్యర్థుల నియామకం - ఎమ్మెల్యే అలజంగి జోగారావు వేపట్టారు.90 మంది పీఓస్ అభ్యర్థులతో పాటు ప్రతీ గ్రామ, వార్డు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి పూర్తి బాధ్యత తీసుకుని వచ్చే ఎన్నికలో వైకాపా అభ్యర్థి పూర్తి ఆధిక్యం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలి - ఎమ్మెల్యే అలజంగి జోగారావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కనరతు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శోభా హైమావతి వేడుక్కు దిశ నిర్దేశనంపార్వతీపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం వచ్చే మార్చి నెల 13-03-2023 తేదీన మన ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఆ ఎన్నికలు వైసిపి అభ్యర్థి భారీ విజయమే లక్ష్యంగా చేసుకొని శుక్రవారం నాడు పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో గల ఆర్య వైశ్య కళ్యాణ మండపం వేదిక వద్ద నియోజకవర్గ స్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులు కలిసి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన ఎన్నికల సమాయత్తం కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిలుగా పార్టీ పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి పాల్గొనడం జరిగినదికార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ నిర్ణయించిన దాని ప్రకారం ఇప్పటికే మన నియోజకవర్గ పరిధిలో గల తొమ్మిది పోలింగ్ స్టేషన్లో ఒక్కో పోలీస్ స్టేషన్కు పదిమంది పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కొరకు సభ్యులను నియమించడం జరిగిందని అలా మొత్తం 90 మంది అభ్యర్థులను నియమించడం జరిగిందని ఈ అభ్యర్థులు అంతా కూడా వారి పరిధిలో గల ప్రతి గ్రామ, వార్డులో ఉన్న ప్రజా ప్రతినిధులను, నాయకులను సమన్వయం చేసుకుని ప్రతి ఓటర్ ను ప్రత్యేకంగా కలిసి వారి మద్దతు కోరాలని సూచించారు. ఈ గెలుపు పార్టీకి ప్రతిష్టాత్మకమని, ఈ గెలుపు ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి మరియు పరిపాలన రాజధాని ఆశయానికి ప్రామాణికంగా భావించాలని ఎందుకంటే మన యాస భాషను పక్కకిరించి చిన్నమాట మాసే వారందరికీ కూడా ఈ గెలుపు ఒక గుణపాఠంగా చూపాలని ద్వారా మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంలో మన ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఎంతో కీలకంగా కానుందని కేడర్కు ఎమ్మెల్యే దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరిశీలకులు సోభా హైమావతి మాట్లాడుతూ మీ అందరూ కూడా మీ మీ గ్రామం/ వార్డుల నుంచి ప్రతీ ఒక్క పట్ట బద్రులు ఓటర్లు కలుసుకుని వారి ఓటును గె, సీఎం వైయస్ జగన్ గారు సూచించిన అభ్యర్థి సౌమ్యులు, ఉన్నత విద్యావంతులు, ప్రస్తుత రాష్ట్ర ట్రామ్మిన కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మంచి వ్యక్తి సీతంరాజు సుధాకర్ పేరుకే ఎదురుగా అంకె రాని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన విజయంలో భాగస్వాములు కాగలరు అని అందరికీ పేరు పేరునా మనవి చేసి మీ పంతుగా బాధ్యతను నిర్వహించి అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు ద్వారా రాష్ట్ర సీఎం వైయస్ జగన్ కి మంచి మంచి గెలుపు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడి తప్పకుండా తమ అధినాయకులు సూచించిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకు తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు జిల్లా వ్యవసాయ సలహాలు వైర్మన్ వాకాడ నాగేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి వైస్ వైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఐ గుణేశ్వరరావు, మూడు మండలాల జడ్పిటిసి సభ్యులు బలగ రేవతమ్మ, మామిడి బాబ్జి, అలజంగి రవి కుమార్, ఎంపీపీ సభ్యులు మజ్జ శోభారాణి, గుడివాడ నాగమణి, బలగ రమణమ్మ, వైస్ ఎంపీపీ లు సదా జగన్నాధ రావు, పూడి శంకరరావు, వెలిది సాయిరాం, తొడబండి సూర్యనారాయణ, ఏఎంసి చైర్పర్సన్ ఎం భాగ్యశ్రీ, వైస్ చైర్పర్సన్ వి శంకర్రావు, మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, పాలవలస మురళీకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జెసిఎస్ కన్వినర్లు గొర్లి మాధవరావు, బంకపల్లి వాసుదేవరావు, గంబూడి శ్రీరాములు నాయుడు, ఉపద్రష్ట సురేష్ కుమార్, స్టేట్ డైరెక్టర్లు శ్రీదేవి, చెవిటి వెంకటరమణ, ఇతర డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, బి సత్యన్నారాయణ, పి నారాయణరావు, ఏ యల్లం నాయుడు, బోను రామి నాయుడు, ఆర్వీ, సచివాలయం కన్వీనర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అండ్ అసోసియేషన్ సభ్యులు ఐక్యమత్యంతో సంఘీభావాన్ని ప్రదర్శించవలసిన అవసరం ఉందని, వారి స్థితిస్థాపకత తో పాటు ఆర్థికంగా పుంజుకోవలసిన అవసరం ఉందన్నారు. నేడు ముద్రణ కు అనేక మెరుగులు తుద్దడం జరిగిందని సూతన సాంకేతికత ఎంతో ఆకర్షణీయమైన విభిన్నమైన రంగులతో ముద్రణ జరుగుతుందని తెలిపారు. ఒకప్పటి ముద్రణకి ఇప్పటి ముద్రణకు ఎంతో వ్యత్యాసం ఉందని, ఎప్పటికప్పుడు టెక్నాలజిని మెరుగుప రచుకొని ముందుకు పోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ వైస్‌ఆర్సిపి ఇన్చార్జ్ పల్లా దుర్గారావు, ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు, ఇతర అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సందర్భంగా నగరం మేయర్ లయన్స్ క్లబ్, రామ్ నగర్ నందు ది చాంబర్స్ ఆఫ్ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రింటర్స్ డే వేడుకలకు నగర మేయర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జోహన్నాస్ గూటెన్ బర్గ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మాట్లాడుతూ ముద్రణ క్రీస్తు శకం 220 కి ముందు మూడు రంగుల్లో క్లాత్లపై ముద్రించేవారిని, కాలక్రమేన ఏడవ శతాబ్దం నాటికి చైనాలో ఇది బాగా విస్తరించిందని, తొమ్మిదో శతాబ్దం నాటికి కాగితంపై ముద్రించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రింటర్స్ డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రింటర్స్

# 51వ వార్డులో సీతంరాజు సుధాకర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం 51వార్డులో ఈస్ట్ పార్క్ లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రెయ్యి వెంకట రమణ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎలక్షన్‌లో మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గారునీలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటుగా వేసి ఆయన గెలిపిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, అలాగే విశాఖ పరిపాలన రాజధానికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించిన వాళ్ళు అవుతారని, అదేవిధంగా ఉత్తరాంధ్రలో వెనుకబాటుతనానికి ఈ ఎన్నిక ద్వారా మన విశాఖపట్నం రాజధానిగా చేసి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టబరుధ్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు గారు,డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ 50 వ వార్డు కార్పొరేటర్ వాలిబల్లి ప్రసాద్ గారు, కో ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు గారు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి క్రిను, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ప్రసున్న రెడ్డి, పెరికి కార్పొరేషన్ డైరెక్టర్ దిడ్డి రమేశ్, పెదాడ రమణి కుమారి, మెట్ట దమయంతి,పప్పల లక్ష్మణ్,శ్యామ్, ధర్మవతి, రత్న, వైవరలక్ష్మి, రాణి, పాన్వాడ అప్పారావ్ మాస్టర్, సారిక నూక రాజు, లాయర్ రమేశ్, మోహన్ రావ్, లక్ష్మినారాయణ, గాంధీనగర్ యువసేన సంఘం వెంకట రమణ మరియు వాళ్ళ టీమ్,50,51 సీనియర్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ కార్నర్‌ను సందర్శించిన ఎఫ్‌డిపి నిపుణుల బృందం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం లోని అమెరికన్ కార్నర్‌ను అమెరికాలోని ఎఫ్‌డిపి డ్రగ్ క్వాలిటీ డివిజన్ డైరెక్టర్ డాక్టర్ కార్మెలో రోసా తో కూడిన ప్రతినిధుల బృందం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో అమెరికన్ కార్నులేట్ సహకారంతో 40 కార్యక్రమాలను నిర్వహించినట్లు కేంద్రం సమన్వయకర్త ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తెలిపారు. గత ఏడాది కాలంలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ఆయన వివరించారు. ఏయూతో అమెరికన్ కాన్సులేట్‌కు ఉన్న అనుబంధం తెలియజేశారు.

కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.నమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్,యుఎస్ ఎఫ్‌డిపి కంజ్యూమర్ సేఫ్టీ ఆఫీసర్ సరీమ్ అక్బర్ , సీనియర్ పాలసీ అడ్వైజర్ బ్రూక్ హాగిన్స్, ఓఆర్‌ఏ నేషనల్ ఎక్స్‌పర్ట్ జోన్ మెలెంజ్,అమెరికాకు చెందిన మయాట్రిస్ గ్లోబల్ క్వాలిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేవ పురాణం, ఏయూ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, అంతర్జాతీయవ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఆదిశక్తి నాగదేవి రామలింగేశ్వర షిరిడి సాయిబాబా ఆలయ ప్రారంభోత్సవం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీశ్రీశ్రీ ఆదిశక్తి నాగదేవి రామలింగేశ్వర అభయాంజనేయ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణ ప్రారంభ మహోత్సవ...

శ్లో॥ గిద్దేవలేతి గరుడధ్వజ సుందరీతి । శాకంబరీతి శశిశేఖర వల్లభేతి ॥ సృష్టిస్థితి ప్రళయ కేళిషు సంస్థితాయై । తస్యై నమస్తై భువనైక గురోస్తరుణ్యై ।.....

శ్రీశ్రీశ్రీ ఆదిశక్తి నాగదేవత వ్యవస్థాపకులు శ్రీమతి & శ్రీ యడ్ల వెంకట రమణరాజు గారి ఆధ్వర్యంలోవాయుపుత్ర లే అవుట్, బక్కన్నపాలెం, 100 ఫీట్ రోడ్,సెయింట్ ఆప్ స్కూల్ వద్ద, మధురవాడ, విశాఖపట్నం నందు స్వస్త్రీ చాంద్రమాన ప్ర శు భకృత్ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పంచమి శుక్రవారం రేవతి నక్షత్రయుక్త మీన లగ్నమున ఉదయం గం॥ 07-46 ని.ఎలకు లోక కళ్యాణార్థం శ్రీశ్రీశ్రీ ఆదిశక్తి నాగదేవి రామలింగేశ్వర అభయాంజనేయ సహిత శ్రీ షిరిడి సాయిబాబా రాష్ట్ర ఆలయ నిర్మాణమునకు భూమి పూజ (శంఖుస్థాపన) నిర్వహించబడును.

శ్రీశ్రీశ్రీ ఆదిశక్తి నాగదేవత వ్యవస్థాపకులు & శ్రీ యడ్ల వెంకట రమణరాజు మాట్లాడుతూ ఆదిశక్తి నాగదేవి అమ్మవారు నర్వదేవతక కొలియే ఉందడానికి అమ్మవారి కళలో కనబడడం చెప్పడం జరిగింది ద ఇది నరసింహ రాజు స్థలంలో ఇక్కడ ఆదిశక్తి నాగదేవ ఆలయం కట్టడం అన్నది ఇక్కడ గ్రామ పెద్దలు అందరు కూడా అందులో సెక్రెటరీ కూడా సపోర్ట్ చేసి ఇక్కడ ఆలయం కడితే ఇక్కడ చాలా అభివృద్ధి అవుతుంది చాలా బాగుంటది అని చెప్తే ఇక్కడ ఆదిశక్తి నాగదేవి వాయుపుత్ర హనుమాన్ షిరిడి సాయినాథ నాగదేవత దేవి మానస దేవి అమ్మవారి శంకుస్థాపన జరిగింది ఇది గత నెలల నుండి ఇదంతా సాధన చేసాం ఈ ఆదిశక్తి నాగదేవి అమ్మవారు గత 30 సంవత్సరాల నుంచి పూజలు అందుకుంటున్నారు. లోకానికి అమ్మవారి సర్వశక్తిగా ఉండాలని మేమందరం కూడా కృషి చేస్తున్నాం...

ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంవివి సత్యనారాయణ,మొత్తం శెట్టి మహేష్, పోతునాన్ని శివ మారుతి శ్రీ బిల్డర్స్,పోతినేని శ్రీనివాసరావు,మూర్తి బాబు,పాల్గొన్నారు...

**ఆలయ నిర్మాణ కమిటీ**

శ్రీ భూపతిరాజు కాళి విశ్వనాథ్ రాజు, శ్రీమతి భూపతిరాజు సుభ్రహ్మణ్య రాజ్యలక్ష్మి గార్ల మరియు బంధుమిత్రులతో పాల్గొన్నారు.

# చోళ్లపదం రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకోవాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, చోళ్లపదం గ్రామ సమీపంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, గొర్లి వంట, మండల శరత్ కుమార్, రాజాన బాలు, రౌతు బాలు, బాలాజి, నరేష్, నిరిపురం గోవింద్, పాలవలస అనిల్ తదితరులు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చోళ్లపదం వద్ద లారీ ఆటోను ఢీ కొట్టిన సంఘటన దురదృష్టకరమని, ఈ సంఘటనలో ఐదుగురు మృత్యువాత పడటం, ఎనిమిది మందికి గాయాలు కావటం బాధాకరమన్నారు. గిరిజన గ్రామం అంటి వలస గ్రామానికి చెందిన గిరిజన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. తక్షణమే బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని అన్నారు. బాధితులందరూ గిరిజనులు కావడంతో గిరిజన ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి స్పందించి వారికి న్యాయం చేయాలన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అలాగే క్షతగాత్రులు కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పించాలన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలు నిరాధారంగా మారడంతో ఆయా కుటుంబాలను ఆదుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. వేసవి దృష్ట్యా రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# ఒమేగా హాస్పిటల్‌లో ఆధునిక టెక్నాలజీతో క్యాన్సర్ రోగులకు చికిత్స

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ స్థాయి సదుపాయాలతో అత్యంత ఆధునిక టెక్నాలజీతో క్యాన్సర్ కు చికిత్సను అందించడంలో ఒమేగా హాస్పిటల్, విశాఖపట్నంలో అగ్రగామిగా నిలిచింది. ప్రజలకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి చికిత్సలు అందించాలని ఏకైక లక్ష్యంతో ఒమేగా హాస్పిటల్ ను అందుబాటులోకి తెచ్చామని ఆరిలోవ హెల్త్ సిటీలో గల ఒమెగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన వైలేకరుల సమావేశంలో హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవిశంకర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ముందుకు సాగడం ఎంతో అవసరం అన్నారు. కొలో స్టోమి, ఇలియోస్టోమి, మొదలైన చికిత్సలు చేయించుకునే క్యాన్సర్ రోగులకు స్టోమా బ్యాగులు అవుతాయని అటువంటి సందర్భాలలో రోగులు కొన్ని నెలల పాటు స్టోమా బ్యాగులపై ఉండవలసిన అవసరం ఉంటుందని దానిని ప్రతి రెండు నుండి మూడు రోజులకు మార్చవలసి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని విశాఖ లో తొలిసారిగా మేము సంరక్షణకు సంబంధించిన వైద్య పరికరాలు సేవలను అభివృద్ధి చేసే సంస్థ కోలో ప్లాస్ట్ తో భాగస్వామ్యం అయ్యామని డాక్టర్. రవిశంకర్ అన్నారు. ఆరోగ్య సంరక్షణ అవసరాలు ఉన్న వ్యక్తులకు జీవితాన్ని సులభతరం చేయాలని ముఖ్య ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# వందే భారత్ రైళ్లపై కేంద్రం సంచలనం- టోటల్‌గా ప్రైవేట్‌కు ?

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా పట్టాలెక్కిన అత్యాధునిక వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఏపీ-తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో ఈ రైళ్లకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. వెయిటింగ్ లిస్ట్ భారీగా ఉంటోంది. ఇప్పటివరకు 10 రైళ్లు వేర్వేరు రాష్ట్రాల్లో వివిధ నగరాల మధ్య రాకపోకలు సాగిస్తోన్నాయి. ఈ సిరీస్ లో ఎనిమిదో రైలు సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య తిరుగాడుతోంది.

భారీగా ఆక్యుపెన్సీ.. సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ 140 శాతం ఆక్యుపెన్సీ రేషియోను రికార్డు చేసింది. ఇతర ఎక్స్ ప్రెస్ రైళ్లలో పోల్చుకుంటే టికెట్ల రేట్లు రెట్టింపు అయినప్పటికీ ప్రయాణికులు పెద్దగా పట్టించుకోవట్లేదు. ఫలితంగా వారి తాకిడి ఏ మాత్రం తగ్గట్లేదు. సమయం, వేగానికి ప్రాధాన్యత ఇస్తోన్నారు. విభిన్న నగరాల మధ్య వందలాది కిలోమీటర్ల మేర రాకపోకలు సాగించే విషయంలో సమయానికి గమ్యస్థానాలకు చేరుకోవాలనే ఉద్దేశంతో వందే భారత్ రైళ్లపై ఆధారపడుతున్నారు.

ఈఓఐ.. కొత్తగా 400 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను రూపొందించడానికి అధికారులు టెండర్లను జారీ చేశారు. నాలుగు చొప్పున దేశీయ, విదేశీ కంపెనీలు ఆసక్తిని వ్యక్తం చేశాయి. ఈ మేరకు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటెర్స్ట్ (ఈఓఐ)ని జారీ చేశాయి. ఈ 400 రైళ్లల్లో సగం స్లీపర్ క్లాస్ కు చెందినవే. మిగిలిన 200.. చైర్ కార్ సర్వీసులు. స్లీపర్ క్లాస్ వందే భారత్ రైళ్లు గరిష్ఠంగా 200 నుంచి 220 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా తీర్చిదిద్దే అవకాశం ఉంది.

ప్రైవేట్ పరం.. కొత్త కోచ్ లను తయారు చేయడం, వాటి నిర్వహణ కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేయనుంది. ప్రస్తుతం చెన్నైలో రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో వందే భారత్ కోచ్ లు తయారవుతున్నాయి. ఇప్పుడు ఈ బాధ్యతల నుంచి ఐసీఎఫ్ ను తప్పించనుంది కేంద్రం. కొత్త కోచ్ ల తయారీ, వాటి నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించనుంది. దీనికోసం ఇప్పటికే టెండర్ల ప్రక్రియను కూడా చేపట్టింది.

అల్ స్టోమ్ కన్సార్టియం.. వందే భారత్ కోచ్ ల తయారీ, నిర్వహణ కోసం ఫ్రాన్స్ కు చెందిన అల్ స్టోమ్, భారత్-స్విట్జర్లాండ్ సంస్థ మేధా-స్టాడ్లర్ రైల్ కన్సార్టియం బిడ్స్ ను దాఖలు చేసింది. ఈ ఒక్క కన్సార్టియం మాత్రమే బిడ్స్ వేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మరే సంస్థ కూడా ముందుకు రాలేదు. స్టాడ్లర్ రైల్ కు అనుబంధంగా పని చేస్తోన్న హైదరాబాద్ కు చెందిన మీడియా సర్వో డ్రైవ్..ఈ కన్సార్టియంలో భాగస్వామిగా ఉంది.

35 సంవత్సరాల పాటు.. 35 సంవత్సరాల పాటు వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు అవసరమైన అల్యూమినియం కోచ్ లను ఈ కన్సార్టియం తయారు చేస్తుంది. అలాగే వాటి నిర్వహణ బాధ్యతలను కూడా ఈ కన్సార్టియమే చూసుకుంటుంది. ఈ కాంట్రాక్ట్ విలువ 30,000 కోట్ల రూపాయలు. వంద రైళ్లకు మాత్రమే సరిపడ అల్యూమినియం కోచ్ లను తయారు చేస్తుందీ కంపెనీ. ఈ మేరకు టెక్నికల్ బిడ్స్ ను దాఖలు చేసింది.

రూ.30 వేల కోట్లు.. ఫైనాన్స్ బిడ్స్ ను దాఖలు చేయడానికి అవసరమైన గడువును 45 రోజులుగా నిర్ధారించింది. తొలిదశలో 13,000 కోట్ల రూపాయలు, 35 ఏళ్ల కాల వ్యవధిలో దశలవారీగా మిగిలిన 17,000 కోట్ల రూపాయలను ఈ కన్సార్టియం కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తుంది. ఈ మేరకు టెక్నికల్ బిడ్స్ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. వందే భారత్ కోచ్ ల తయారీని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేయడం పట్ల వ్యతిరేకత ఎదురవుతోంది. ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి.

# హాథ్ సే హాథ్ జోడో యాత్ర.!

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** దుంబ్రిగూడ మండలం గసభ పంచాయతీ లోగిరి. (నొగిరి)గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 2 నెలల పాటు నిర్వహించనున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రకార్యక్రమం11వ రోజు లిఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన విభాగ రాష్ట్ర చైర్మన్ పాచిపెంట శాంతకుమారిని ప్రేమ పూర్వకంగా పూలదండ వేసిగిరిజన మహిళలు బొట్టు పెట్టి గ్రామం మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికారు ఆమె ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.

గిరిజన హక్కులు చట్టాలు సంపూర్ణంగా అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని శాంతకుమారి గ్రామస్తులకు తెలియజేశారు గిరిజన ప్రజల బ్రతుకు మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణి పాలనపై దండయాత్ర" అని శాంత కుమారి పేర్కొన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు వంట గేస్ పెట్రోల్ డీజల్ ధరలు తగ్గించాలని సామాన్య గిరిజన ప్రజలు కొని తిని బ్రతకలేని పరిస్థితిలో ఉన్నారనిలి ప్రతి ఒక్క గిరిజన ప్రజలు ఈ యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి పార్టి వైసిపి పార్టి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి పంచి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్రపాతురాజు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తేడా వారికి భీమారావు మండల కిసన్ సెల్ మండల అధ్యక్షుడు గొల్లూరి సుందర్ రావు అరకు వేలి మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులుబోయి రఘు శెట్టి రామచంద్ర రావుకాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ శ్రీమతి గెమ్మెలి పార్వతి నాయకులు వంతల గోపి కుర్ర సీమన్న పాంగిసద్దు పాంగి రాధమ్మ పంగి మల్లన్న కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488